ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 04, సెప్టెంబర్ 2025 16 పేజీలు





# కేసీఆర్‌కి పేదల.. ఉసురు తగిలింది

ఒంటరిగా కూర్చుని ఏడుస్తున్నాడు

లక్ష కోట్లు దోచుకున్నా మనశ్శాంతి లేదు

కుటుంబమంతా అంతర్గత కుట్రలతో భ్రష్టుపట్టింది

అవినీతి పాపం వాళ్లని వెంటాడుతున్నది

బిఆర్ఎస్ చచ్చినపాము

ఈ రొంపిలోకి కాంగ్రెస్‌ని లాగాలని చూస్తున్నారు

మాకు ప్రజలకు సేవచేసేందుకే సమయంలేదు

మీ చెత్త పంచాయతీలు మాకెందుకు

పొంగులేటి సమర్థత తనకు సాయపడుతున్నది

రెవెన్యూ హౌసింగ్ శాఖలు తనను తలెత్తుకునేలా చేస్తున్నాయి

సామాన్యుల విద్యకోసం ప్రత్యేక ప్రణాళికలు

విదేశీ ఉపాధిపై దృష్టిపెడుతున్నాం

చంద్రుగొండ సభలో ముఖ్యమంత్రి రేవంత్

## కన్నకూతురే ఈరోజు ఆయన వెన్నులో బాకయింది

**కొత్తగూడెం/ప్రభాతవార్త**

హద్దులుమీరిన అవినీతితో మనిషనేవాడు ఎన్ని లక్షల కోట్ల హీన సంపాదన పోగుచేసుకుంటే మాత్రం ఏం ప్రయోజనం.., కనీసం ఒక్క గంటపాటు మనశ్శాంతిగా కంటిమీద కునుకు లేనప్పుడు., ఆ సిరిసంపదలు ఉంటే ఎంతా లేకపోతే ఎంతా.., అసలిలాంటి మానవజీవితానికి సార్థకత ఎక్కడ.., అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని ఉద్దేశించి ప్రత్యక్షంగా దెప్పిపొడిచారు. బుధవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో స్థానిక ఎంఎల్‌ఎ జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన అనేక అంశాలపై సుదీర్ఘోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ., కెసిఆర్ తనచేతుల్లో పదవి ఉన్నంతకాలం భూమ్మీద నిలబడలేదనీ., అహంకారంతో విర్రవీగి లక్షల కోట్ల అవినీతి సొమ్ములు పోగేసుకున్నారని.,అవేమీ ఇప్పుడు ఈ కుటుంబాన్ని కాపాడలేకపోతున్నాయన్నారు.

వివరాలు 2లో..






# నెరవేరిన పేదల.. సొంతింటి కల

**చంద్రుగొండ, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు

9వ పేజీలో...





పేదరికాన్ని పారదోలడమే మా ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం

బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

# కెసిఆర్‌కి పేదల ఉసురు తగిలింది

**(మొదటి పేజీ తరువాయి..)**

తల్లి.. తండ్రి.. బావా.. బామ్మర్ది.. చెల్లి.. ఇలా వీళ్ళంతా ఒకరి వెన్నులో మరొకరు భళ్ళాలు దింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి హోదాల్లో తన సంతానానికీ చుట్టాలకూ బంగళాలూ.,టివిలు,పత్రికలు,దొంగ భూములు కోట్లాది రూపాయల బ్యాంకు బ్యాలెన్సులూ దోచి పెట్టినప్పటికీ ఇవేమీ మమకారాన్ని అందించకపోగా, అయినవారే శతృవులై.,ఈరోజున ఆయన తన ఇంట్లో ఒంటరిగా కూర్చుని ఏడుస్తున్నారని, ఎవరెంత చేసుకుంటే ఎవరికైనా అంతే దక్కుతుందనే సామెత వీరి విషయంలోనే ప్రత్యక్ష నిదర్శనంగా ఉన్నదని వేదాంతధోరణి వల్లెవేశారు. కన్నకూతురే ఈరోజున తండ్రిని రాజకీయంగా సమాధి చేస్తున్నదంటే ఇంతకన్నా దుర్భర పరిస్థితి ఎవరికీ ఉండదన్నారు. పైగా ఈ ప్రతికూల పరిస్థితుల్ని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టేందుకు పాపం కుప్పిగంతులు వేస్తున్నారని, కుటుంబ కలహాలు, వారి ఆధిపత్యపోరాటాల్లో కలుగజేసుకునే తీరిక మాకులేదని, ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు అందించాల్సిన ప్రయోజనాలు, రేషన్‌కార్డుల మంజూరు, పేదల చదువులు వంటి అనేక ప్రధాన అంశాల్లో ఏవిధంగా ముందుకు వెళ్ళాలా అనేదానిమీదనే క్షణం తీరికలేకుండా ఉన్నామని, మీ చెత్తపంచాయతీల్లో తల దూర్చే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. ఈ కుటుంబ రాజకీయం ఓ కాలకూటవిషమని ప్రజలంతా గ్రహించారు కాబట్టే బిఆర్ఎస్‌ని పాతిపెట్టారని, ఇది చచ్చిన పాముగా అభివర్ణించారు.

### పొంగులేటి సమర్ధత తనకు సాయపడుతున్నది

తాను ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించాక.,ప్రజలకు ఇచ్చిన అత్యంత ప్రధాన హామీలైన ఇందిరమ్మ ఇళ్ళు, ధరణి రద్దు వంటి వాటిని సమర్ధవంతంగా సాకారం చేయగలిగే సమర్ధత పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఉన్నదని తాను గ్రహించానని, ఆమేరకు ఈరెండు కీలక శాఖలు ఆయనకే అప్పగించేందుకు రాహుల్‌గాంధీ, ప్రియాంకాలను ఒప్పించానని వెల్లడించారు. కెసిఆర్ అవినీతిని ప్రజలముందుకు తెచ్చి దానికో అంతిమ తీర్పు ఖచ్చితంగా వచ్చే మరో గురుతర బాధ్యత తన నెత్తిన ఉన్న కారణంవల్లకూడా పొంగులేటికి ఆశాఖలు అప్పగించి, ప్రశాంతంగా తనపని తాను చేసుకుంటున్నానని అన్నారు. అనుకున్నట్లుగానే సామాన్యుల నెత్తిన గుదిబండగా తయారైన ధరణి ని బొందపెట్టి, భూభారతిని విజయవంతంగా అమల్లోకి తేవడంలో ఆయన విజయం సాధించారని కొనియాడారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళ అంశం కూడా ఆయన కృషితో ముందుకు సాగుతున్నదన్నారు. సామాన్యుడు తన సొంతింట్లోకి వేళ్ళేప్పుడు వాళ్ళ ముఖంలో తొణికే ఆనందాన్ని చూస్తే నాయకుడిగా తనకు ఇంతకన్నా మించిన సంతృప్తి లేదని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. అందుకే అన్నింట్లోనూ ప్రధాన అవసరమైన గూడు అర్హులందరికీ అందాలని, ప్రతీ నియోజకవర్గానికీ తొలివిడతగా 3500 ఇళ్ళు మంజూరు ఇవ్వగా, అశ్వారావుపేట ఎంఎల్ఎ ఆది మాత్రం మరో 1000 అదనంగా అంటే 4500 ఇళ్ళు తెచ్చుకుని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని కితాబునిచ్చారు.

### విద్యకు పెద్దపీట

ఒకప్పుడు కడుపేదలకు ప్రభుత్వ భూములను ఎసైన్ చేసి వారిని ఏదోలా ఆర్ధికంగా ఆదుకోడానికి అవకాశం ఉండేదని, ఎందుకంటే ఈరోజుల్లో మిగులు భూమి కొరత లేనందున ఇది సాధ్యమైందని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ఎవరికైనా ఒక సెంటు ఇళ్ళ స్థలమివ్వడానికి సయితం ఖాళీ లేని నేటి స్థితిలో పేదని పైకి తేవడానికి మనముందున్న ఏకైక మార్గం విద్య మాత్రమేనని పలుమార్లు ఆయన నొక్కి వక్కాణించారు. దీనికోసం తన చేతుల్లో ఉన్నతవరకూ ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, ఇప్పటికే కేవలం విద్య కోసం రూ.40వేల కోట్ల కేటాయింపులు చేశామని, ఇందులో రూ.20వేల కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకోసమే ఉన్నదని వివరించారు. విదేశీ ఉపాధిమీద మనమంతా దృష్టిసారించాలని, అందుకనుగుణంగానే మనందరి అడుగులు పడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు శ్రీహరిని ఇంచార్జి మంత్రిగా ఇస్తున్నామని, స్థానిక ఎంఎల్ఎలు, ఎంపిలంతా తమ అవసరాలను ఈయనతో సమీక్షించుకుని, ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ప్రజలకు మరింత చేరువ కావాలని రేవంత్ సూచించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... నాలుగు ఇటుకలు పెట్టి ఆ ఇటుకల మీద స్లాబ్ వేసి ఇది ఇల్లు అని చెప్పిన దాని కంటే పేద వాడి ఆత్మ గౌరవం, భరోసా, భద్రత ఇవ్వాలని ఎన్నికల ముందు మన నాయకుడు రాహుల్‌గాంధీ ఏదైతే చెప్పారో, ఎన్నికల సమయంలో నాటి పీసీసీ అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారో గడిచిన పదేళ్ల పరిపాలనలో ఆ ప్రభుత్వం పేదోడిని చీడ పురుగులా చూసిందని, కానీ ఈ ప్రభుత్వం అక్కున చేర్చుకొని న్యాయం చేసిందని అన్నారు. నాటి ప్రభుత్వం కమీషన్ల కోసం కక్కుర్తి పడిందని, ఈ ప్రభుత్వం పేదోడిని దేవుడిలా భావించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్ని కార్యక్రమాలను ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు.

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ... ఈ రోజు చాలా సంతోషకరమైన కార్యక్రమం. ఇందిరమ్మ ఇళ్లు రావడం, ఈ రోజు సీఎం చేతుల మీదుగా ప్రారంభించడం అదృష్టంగా ఉందని అన్నారు. చంద్రుగొండ నుంచి ప్రారంభించడం వెలకట్టలేని సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రేవంత్ సర్కార్‌లో ఎన్నో సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. సుమారు 55 లక్షల ఇళ్లకు జీరో బిల్ ఇస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కోసం ప్రభుత్వానికి రూ.4 వేల కోట్ల వరకువస్తుందని, రైతుల రుణమాఫీ, సన్న బియ్యం, రైస్ బోనస్, రైతు భరోసా ఇచ్చామని ఇదంతా రేవంత్ సర్కార్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని బతికించి మళ్లీ అదికారంలోకి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ టైగర్ రేవంత్‌రెడ్డి అన్నారు.

జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... గత పదేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను కూకటి వేళ్లతో పెకిలించి మరోసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంపన్నుడు అయినా కూడా తన జీవితంలో ఏదో ఒకటి చేయాలి, పేద బడుగు బలహీన వర్గాలకు తనవంతు చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్లను తీసుకొచ్చి సీఎంను ఒప్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన పదేళ్ల పాలనను చూశామని, దాని నుంచి విముక్తి కోసమే ప్రజలు మార్పు కోరుకున్నారన్నారు. పార్టీలకు అతీతంగా ఇళ్లను ఇవ్వడం మన ప్రభుత్వానికే సాధ్యమన్నారు.

అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ... నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ... ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కొల్పోకుండా ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ,రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు కోరం కనకయ్య, పినపాక పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో రూ.51లక్షల నోట్లుతో గణేష్ అలంకరణ

**పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు**

**పూజలు చేసిన ఐడీసీ చైర్మన్ విజయబాబు**

**సత్తుపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కోదండ రామాలయం ఆవరణలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎనిమిదవ రోజు అయిన బుధవారం గణనాథుడికి ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో రూ51 లక్షల 600 రూపాయల నోట్లతో గణనాథుని అలంకరణ చేశారు. ఇంత పెద్ద మొత్తంలో నగదుతో గతంలో ఎప్పుడు గణనాథుని అలంకరణ చేసిన దాఖలాలు లేవు ఈరోజు చేయటం ఇదే ప్రథమం అని కమిటీ బాధ్యతలు తెలిపారు. నోట్లతో గణనాథుని అలంకరణ గతంలో 40 లక్షల రూపాయల విలువైన నోట్లతో మేరకే చేసేవారు, ఈ ఏడాది బుధవారం11 లక్షల600 రూపాయలు అదనంగా నోట్ల దండలతో గణనాథుని అలంకరణ చేయడం ఇదే ప్రథమ మణి ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ ల బుధవారం ప్రభాతవార్తకు చెప్పారు. 50,100,200,500, రూపాయల నోట్లతో గణనాథుని అలంకరించడంతో భక్తులకు ప్రత్యేక ఆకర్షణలో గణనాథుడు దర్శనమిచ్చారు. ఇంత పెద్ద ఎత్తున గణనాథుని నోట్లతో అలంకరించారనే సమాచారం తెలుసుకొని సత్తుపల్లి పట్టణంతో పాటు



చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు చేసిన ఐడీసీ చైర్మన్... పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నిర్వహిస్తున్న 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పెద్ద ఎత్తున నగదుతో అలంకరించిన గణనాథుని రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చైర్మన్ విజయబాబుని ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, కమిటీ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ కమిటీ బాధ్యులు సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసినా అనంతరం శాలువాతో ఘనంగా విజయబాబును సన్మానించారు.



# జిల్లాలో మల్టీ జోన్ I ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పర్యటన

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

జిల్లాలో మల్టీ జోన్1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం పర్యటించారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మల్టీ జోన్ 1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి హైదరాబాద్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్తూ మార్గం మధ్యలో ఖమ్మం పోలీస్ గెస్ట్ హౌస్ చేరుకున్నారు.దీంతో ఆయన ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నుండి గౌరవ ఐజీ వందనం స్వీకరించారు. జిల్లా పరిస్థితులపై ఆయన కొద్దిసేపు పోలీస్ అధికారులతో చర్చించారు.

# పంచాయితీ కార్యదర్శి వేధించేవాడని మహిళా పారిశుధ్య కార్మికుల ఆవేదన

*.తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 03 (ప్రభాత వార్త)*

ఉపాధి కోసం గ్రామపంచాయితీలో పారిశుద్ధ్య కార్మికులుగా చేరిన నిరక్ష యరాసులైన అమాయక మహిళలకి నీలి చిత్రాలు చూపిస్తూ,చాలా బాగుంటాయని చూడాలని పంచాయితి కార్యదర్శి అసభ్యకరంగా వ్యవహరిస్తూ వేధించేవాడని ఆరోపిస్తూ బాధితులు ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం వారి గోడును వెళ్లబోసుకున్నారు.వారి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బచ్చోడు తండా గ్రామపంచాయితీలో గుగులోత్ విజయ,గుగులోత్ సరోజ,గుగులోత్ నరేష్ గతేడాది డిసెంబర్ లో పారిశుద్ధ్య కార్మికులుగా విధుల్లో చేరారు. నిత్యం గ్రామంలో పేరుకు పోయిన పారిశుద్ధ్య పనులను చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు నెల నెలా రావాల్సి న వేతనాలు రాక,ఆర్థిక పరిస్థితి బాగోలేక కుటుంబ పోషణ కష్టంగా మారిందని, వేతనం ఇప్పించాలని సదరు కార్యదర్శి గంజి విద్యా సాగర్‌కి కార్మికులు మొరపెట్టు కున్నారు.కొన్ని రోజులు తర్వాత వేతనాలు వచ్చాయని పిండిప్రోలు ఐఓబి బ్యాంక్ వద్దకు ముగ్గురు కార్మికులను పిలిపించిన కార్యదర్శి ఓ ఖాళీ కాగితం పై వారి వేలి ముద్రలు



వేయిం చుకుని మీరు ఇంటికి వెళ్లండి డబ్బులు తీసుకుని వస్తానని చెప్పి పంపించారు.మరుసటి రోజు వేతనం ఇవ్వాలని అడుగగా బ్యాంక్ లో ఇంకా డబ్బులు రాలేదని చెప్పి నమ్మబలికినట్లుగా తెలిపారు.

**పర్మినెంట్ చేయాలంటే ముప్పై వేలు ఇవ్వాల్సిందే..!**

తాత్కాలికంగా పనిచేస్తున్న ముగ్గురు కార్మికులను పర్మినెంట్ చేస్తానని మాయమాటలు చెప్పి ఒక్కొక్కరి వద్ద పది వేల రూపాయలను డిమాండ్ చేయగా మేము అంత ఇచ్చుకోలేము అని బ్రతిమిలాడి ఒక్కొక్కరు నాలుగు వేల చొప్పున ముగ్గురు కలిపి పన్నెండు వేల రూపాయలను కార్యదర్శి విద్యా సాగర్ కి ముట్టజెప్పామని కార్మికులు లభోదిబోమంటున్నారు.దీనికి తోడు గిరిజన తండాకి చెందిన మహిళలు కావడంతో వారిని నిత్యం అసభ్యకరంగా మాట్లాడుతూ అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అసభ్య పదజాలంతో పాటుగా పలుమార్లు కులం పేరు ప్రస్తావిస్తూ దూషించేవాడని వాపోయారు.పొట్ట కోటి కోసం కార్మికులుగా చేరిన తమకి నీలి చిత్రాలు చూపిస్తూ పాక్షి క ఆనందం పొందేవారని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు.నరేష్ అని కార్మికుడిని సైతం సర్జరీ చేయించుకుని ట్రాన్స్ జెండర్ గా మారితే ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తానని హేళన చేసేవాడని తెలియజేశారు.కార్యదర్శి విద్యాసాగర్ వైఖరి పై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

**. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం:ఎంపిడిఓ షేక్ సిలార్ సాహెబ్**

మహిళ పారిశుధ్య కార్మికులకి నీలి చిత్రాలు చూపిస్తూ అసభ్యకరంగా వ్యవహరించిన తీరు,పర్మినెంట్ చేస్తానని డబ్బులు తీసుకున్న విషయం తనకు తెలియదని ఎంపీడీఓ షేక్ సిలార్ వార్త తో తెలిపారు.విచారణ చేపట్టి నిజమని రుజువైతే కచ్చితంగా కార్యదర్శి పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, కార్మికులకు న్యాయం చేస్తానని వెల్లడించారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

## సోదరభావంతో మెలగాలి: సీఐ ముష్కరాజ్

*ఏదులాపురం మున్సిపాలిటీ,ప్రభాతవార్త :*

అన్నదానం అన్ని దానాల్లో కంటే మహాదానమని, భక్తి శ్రద్ధలతో అందరూ సోదరభావంతో మెలగాలని ఖమ్మంరూరల్ సీఐ ముష్కరాజ్ కోరారు. ఏదులాపురం మున్సిపాలిటీ 28వ డివిజన్ వరంగల్ క్రాస్ రోడ్డు డీబీఆర్ సర్కిల్ రోడ్డు నంబర్2లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు కూడా నిర్వహించాలని ఆకాంక్షి ంచారు. సుమారు 1200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో మాదార్ సాహెబ్ ట్రస్ట్ చైర్మన్ మైబెల్లీ సాహెబ్, అక్కినేపల్లి దేవయ్య, ఠాగూర్, లగిశెట్టి రమేష్, ఉమా మహేష్, శాబాదు



చంద్రశేఖర్ రెడ్డి, ఆలేటి అవినాష్, నారపొంగు శ్రీనివాస్, బూర్లే శ్రీనివాస్, కమిటీ సభ్యులు దాచేపల్లి వినోద్, కిట్టు,నారపొంగు సాయి, బిట్టు, లక్కీ, సాయి, దేవా,కళ్యాణ్ పాల్గొన్నారు.

## మదార్ సాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు మండపాలకు విరాళాలు..

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వినాయక మండపాలకు మదార్ సాహెబ్ ట్రస్ట్ చైర్మన్ మైబెల్లీ సాహెబ్ విరాళాలు అందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకు అతీతంగా వినాయక ఉత్సవాలు నిర్వహించడం గొప్పం విశేషమని అన్నారు. అదే విధంగా ఈ మధార్ సాహెబ్ ట్రస్ట్ కూడా పనిచేస్తుందని పేర్కొన్నారు. అంతేకాంకుడా వచ్చే దసరా సందర్భంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలకు



కూడా ఈ ట్రస్ట్ సేవలు ఎంతోగాను ఉంటాయని హామీ ఇచ్చారు. అధే విధంగా గత పది సంత్సరాల నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు పరిధిలో ఏ కార్యక్రమం జరిగాన మదార్ సాహెబ్ ట్రస్ట్ తరపున ఏదో విధంగా ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ఈ ఏడాది గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు మదార్ సాహెబ్ ట్రస్టు తరపున చైర్మన్ మైబెల్లి సాహెబ్ స్వయంగా మండపం మండపం తిరుగుతూ భారీ విరాళాలు బుధవారం అర్ధరాత్రి వరకు నిర్వకులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయనకు పలు మండపాల వద్ద ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు షేక్ రఫీ, మస్తాన్, హుస్సైన్, రాజు, రాంబాబు, నరేష్, కమల్, ఫణి కుమూర్ తదితరులు పాల్గొన్నారు.

# చేపపిల్లల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

*కూసుమంచి, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త)*

మత్స్య కారులకు "తెల్ల చేప పిల్లల ఉత్పత్తి, హేచరీ యాజమాన్యం" అను నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు బుధవారంతో విజయవంతంగా ముగిసింది. ఖమ్మం, సూ ర్యాపేట, కొత్తగూడెం, ములుగు, నల్లగొండ, సిరిసిల్ల, వరంగల్ జిల్లాల నుంచి 23 మంది హాజరైనారు. ప్రొఫెసర్ డి. రవీంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా చేపలకు మంచి డిమాండ్ ఉందని, చేపలు తినడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో రాష్ట్రాన్ని చేప పిల్లల ఉత్పత్తి భాండాగారంగా మార్చాలని ఆకాంక్షి ంచారు. డాక్టర్ ఎన్ ప్రభంజన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..వివిధ రకాల చేప పిల్లల ఉత్పత్తి పద్ధతులను గురించి, చేప పిల్లల పెంపకంలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ..గత కొన్ని దశాబ్దాలుగా తెలంగాణలోని దాదాపు 3700 మందికి పైగా మత్స్య రైతులకు మా పరిశోధన స్థానం ద్వారా శిక్షణ ఇచ్చామని, ఇప్పుడు జరుగుతున్న తెల్ల చేప పిల్లల ఉత్పత్తి, హేచరీ యాజమాన్యం అను అంశాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని తెలంగాణ రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తిని మరింత పెంచగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. జి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఆత్మ అశ్వరావుపేట డివిజన్ భద్రాద్రి కొత్తగూడెం మాట్లాడుతూ చేప పిల్లలను రవాణా చేసేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. బీ రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పాలేరు మాట్లాడుతూ...నర్సరీ చేప పిల్లల పెంపకంలో నీటి యాజమాన్య పద్ధతుల గురించి, ప్లవకాల తయారీ గురించి, చేపల చెరువులలో వాటర్ టెస్టింగ్ గురించి వివరిస్తూ వారి స్వహస్తాలమీదుగా క్షేత్రస్థాయిలో వివిధ చెరువులలోని వాటర్ శాంపిల్స్ ను తీసుకువచ్చి కిట్స్ ద్వారా వాటర్ టెస్టింగ్ చేయించారు. పీ. శాంతన్న పీహెచ్ డీ స్కాలర్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, నెల్లూరు మాట్లాడుతూ..నర్సరీ చేప పిల్లల చెరువులలో పాటించవలసిన ఫీడింగ్ పద్ధతుల గురించి మత్స్య రైతులకు వివరించి క్షేత్రస్థాయిలో వారి చేత నర్సరీ చేప పిల్లల చెరువులలో మేత తయారు చేయించి వేయించారు.చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందజేశారు.

# నేరాలు-దారుణాలు

## సీఎం సభకు తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు



*తల్లాడ, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనకు తల్లాడ మండలం నుండి మహిళలతో పాటు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్ళారు. ప్రత్యేకంగా మహిళల కోసం బస్సులను కేటాయించడంతో రింగ్ రోడ్ సెంటర్ వద్ద ర్యాలీను ఎంపిడిఓ సురేష్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, కటికి కిరణ్‌కుమార్, బి. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్ల ర్యాలీ...

ముఖ్యమంత్రి పర్యటనకు రింగ్ రోడ్ వద్ద రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కార్ల ర్యాలీ ద్వారా తరలివెళ్ళారు. కుర్నవల్లి నుండి అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, రామారావు, నూతనకల్‌లో గణేశుల రవి ఆధ్వర్యంలో కార్ల లో తరలివెళ్ళారు.

## డిసిసిబి చైర్మన్‌కు సన్మానం



*తల్లాడ, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*

డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావును తల్లాడ బ్యాంక్ మేనేజర్ కవిత ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంక్ నుండి ఋణాలు పొందిన వారి నుండి సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పెండింగ్ బకాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ మేనేజర్ ఉష, సూపర్‌వైజర్ ప్రభాకర్, బ్యాంక్ ఎఫ్ఎల్‌సి బాల మురళీమోహనరావు పాల్గొన్నారు.


## అర్ధరాత్రి దారి దోపిడి ముఠా హల్ చల్.

**గుజరాత్ లారీ డ్రైవర్ ను బెదిరించి 8 వేలు దోపిడి**

**...దాబా వద్ద దాడి చేసి 10 వేలు ఫోన్ పే కొట్టించుకున్న వైనం!..**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 03(ప్రభాత వార్త)*

దారి దోపిడి ముఠా అర్ధరాత్రి హల్ చల్ చేస్తున్నాయి.రాత్రి వేళల్లో ఆటోల్లో గస్తీ కాసి ఇతర రాష్ట్రాలకి చెందిన లారీలను ఆపి బెదిరింపులకు గురి చేసి దోపిడీకి పాల్పడుతున్నారు.ఈ నేపథ్యంలో దారి దోపిడికి గురైన




బాధితులు బుధవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి.గుజరాత్ రాష్ట్రానికి చెందిన దిలీప్ ముచ్చర్ జిజే 36 వి 8373 నంబర్ గల లారీలో ఖమ్మం నుండి వరంగల్ వైపు మొక్కల లోడుతో వెళ్తున్నాడు.ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీ సిటి దాటిన తర్వాత టిఎస్ 04 గిని 3405 ఆటోలో లారీని వెంబడించి ఆపి నలుగురు వ్యక్తులు డ్రైవర్ దిలీప్ ముచ్చర్ ను ఆయుధాలతో బెదిరించి అతని వద్ద ఉన్న ఎనిమిది వేల రూపాయల నగదును దోచుకెళ్లారు.అనంతరం డ్రైవర్ దిలీప్ ముచ్చర్ తిరుమలాయపాలెం మండలంలోకి ప్రవేశించగా మరోసారి అదే ఆటోలో లారీని వెంబడి ప్రయాణించారు.పాతర్లపాడు సమీపంలోకి పభాగ్యలక్ష్మి ్మ కాటన్ మిల్ ప్రక్కన గల రాజస్తాన్ దాబా వద్ద లారీని ఆపగా మళ్లీ అక్కడికి వచ్చిన దోపిడి ముఠా దాబా నిర్వాహకుడు రుస్తుం ఖాన్ ను చేతులతో కొట్టి డబ్బులు ఇవ్వకపోతే చంపుతామనిబెదిరించి ఫోన్ పే ద్వారా చరవాణి సంఖ్య 9515605367 కి పది వేల రూపాయల నగదును బదిలీ చేసుకున్నారు.తెలివిగా వ్యవహరించిన డ్రైవర్ ముచ్చర్ తన చరవాణిలో ఆటో వివరాలను వీడియో తీసి రుస్తుం ఖాన్ తో కలిసి ఆధారాలతో సహా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

భువనగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త: తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష కమిటి జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రంగాల్లో రుణాల పంపిణీ, ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ లోన్ల పరిష్కారం వంటి అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ పంట రుణాలు మరియు దీర్ఘకాలిక రుణాల కింద మొత్తం రూ.1028.63 కోట్లు పంపిణీ అయ్యాయని తెలిపారు. వీటిలో పంట రుణాలు మాత్రమే రూ.467.61 కోట్లు ఉండటం విశేషమని పేర్కొన్నారు. వార్షిక వ్యవసాయ రుణాల లక్ష్యం 23.69 శాతం చేరుకోవడం ఒక సానుకూల సూచికననిఅన్నారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తూ రంగంలో రూ.281.78 కోట్లు రుణాలు మంజూరయ్యాయి. మొత్తం ప్రాధాన్య రంగాల కింద ఇప్పటివరకు రూ.1323.92 కోట్లు పంపిణీ అవ్వడం, వార్షిక లక్ష్యం 24.55 శాతం చేరుకోవడం హర్షణీయమని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రధాన్ మంత్రి ముద్రా యోజన కింద 3,178 ఖాతాలకు రూ.63.54 కోట్లు.స్వయం సహాయక సంఘాలకు రూ.219.25 కోట్లు.మెప్మా సమభావన సంఘాలకు రూ.19.29 కోట్లు.పీఎం శ్రీ నిధి కింద మూడు విడతల్లో 12,433 దరఖాస్తులు మంజూరి అయ్యాయని తెలిపారు. పీఎం ఈజీపి, పీఎం విశ్వ కర్మ పథకాల కింద గణనీయమైన రుణాలు మంజూరైనప్పటికీ, కొంతమంది లబ్ధిదారుల దరఖాస్తులు బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ గుర్తుచేశారు. బ్యాంకులు,శాఖలు సమన్వయం పెంచితే ఈ పెండెన్సీ త్వరగా అధిగమించవచ్చునని కలెక్టర్ స్పష్టం చేశారు.స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ తక్కువగా ఉన్న గుండాల, మోత్కూర్, అడ్డగూడూర్, నారాయణపూర్ మండలాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు మైక్రో ఫైనాన్స్ రుణాలకు దూరంగా ఉండి, బ్యాంకుల ద్వారా సకాలంలో రుణాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్, జిల్లా చేనేత !! జౌళి శాఖ అధికారి శ్రీనివాస్, మెప్మా పీడీ రమేష్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ, ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ డీడీఎం రవీందర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కమలాకర్ తో పాటు ప్రభుత్వ అధికారులు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు



## పంట కోత ప్రయోగాలు కీలకం

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

### డిజిటల్ విధానంలో పంటకోత ప్రయోగాలకు శిక్షణ

భువనగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త: పంట కోతల దిగుబడి అంచనా కోసం పంట కోతల ప్రయోగం కీలకమని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంటకోత ప్రయోగాల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కేటాయించిన అధికారుల ద్వారా తప్పులు లేకుండా సక్రమంగా ప్రయోగాలు జరగాలని సూచించారు. సేకరించిన వివరాలను సమయానికి కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ గణాంక సేకరణ పద్ధతిలో సమర్పించాలనీ, ప్రాథమిక స్థాయి కార్యకర్తలు ప్రయోగాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రమణ మాట్లాడుతూ పంటకోత ప్రయోగాల ద్వారా లభించిన సమాచారం రైతుల సమస్యలను అర్థం చేసుకోవడంలో, భవిష్యత్తులో తీసుకోవలసిన నిర్ణయాలకు మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ, వ్యవసాయ విభాగ అధికారిణి నీలిమ,మండలప్రణాళికాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి

### గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన ఆర్డిఓ, డిసిపిలు

బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: ప్రజలు ముఖ్యంగా యువత వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను



ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి డిసిపిలు అక్షాన్స్ యాదవ్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లు ను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో డీజీలకు అనుమతులు లేవని తెలిపారు. యువకులు ప్రశాంత వాతావ ణంలో నిమజ్జన వేడుకలలో జరుపుకోవాలని అన్నారు. నిమజ్జన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి ట్రాఫిక్ డిసిపి మనోహర్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : భూ భారతి రెవెన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు ల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం భువనగిరి తహసిల్దార్



కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులో చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఎమ్మార్వో అంజిరెడ్డికి సూచించారు. అనంతరం మహిళా శక్తి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు.

### బారీగా నిలిచిన వాహనాలు.

### ట్రాఫిక్ కు అంతరాయం.

తిరుమలగిరి. ప్రభాతవార్త: యూరియా కష్టాలు ఇప్పట్లో తీరేది లేదనుకున్న రైతులు పోరుబాట పట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని వందలాది మంది రైతులు తెల్లవారుజామునుండే ఆడ, మగ,పిల్ల, జల్లా తేడా లేకుండా యూరియా కొరకు స్థానిక పాక్స్ కార్యాలయం ముందు బారులు కడుతున్నారు. వచ్చిన ఒక లారీ సుమారు 222 యూరియా కట్టలను రైతుకు రెండేసి కట్టల చొప్పున అప్పజెప్పడంతో మిగిలిన రైతుల నిట్టూర్పు స్తూ వెను తిరుగుతున్నారు. దీంతో రైతులు దిక్కుతోచక బుధవారం కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ప్లే కార్డు చేతబట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు రైతులు పొలాలు నాట్లు వేసి నెలరోజులు దాటినప్పటికీ ఇప్పటివరకు మొదటి డోస్ యూరియా వేయకపోవడంతో వరి చేను ఎదుగుదల లేకపోవడం పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి రోజు అరకొర వస్తున్న యూరియా రైతుల అవసరాలకు సరిపడా లేకపోవడంతో మమ్ములను పట్టించుకునే నాథుడే లేడంటూ రైతులు పోరుబాట పట్టారు. ఆయకట్టు ఆయకట్టే తన ప్రాంతాల్లో వివిధ పంటలుసాగుచేసిన భూములకు సుమారు వెయ్యి టన్నుల యూరియా అవసరం కాక స్థానిక పాక్స్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 350 టన్నులు మాత్రమే సరఫరా చేసినట్లు తెలిపారు. రైతులు రోడ్డు ఎక్కి ధర్నా చేస్తున్నారని విషయం తెలిసిన ఎస్ఐ కైగూ రి నరేష్ ధర్నా దగ్గరికి చేరుకొని వ్యవసాయ అధికారులతో మాట్లాడి రైతులను శాంతింపజేసి విరమింప చేశారు. యూరియా కొరతపై తహశీ ల్దార్ గాజుల ప్రమీల ఏవో పార్వతి చౌహాన్, ఎస్ఐ కైగూ రి నరేష్, సీఈవో కొరివి నర్సయ్యలతో సమీక్షించి ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను టోకెన్లతో రైతులకు అందించాలని, లైన్ లో నిలుచున్న వారికి టోకెన్లు జారీ చేయాలన్నారు. యూరియా పంపిణీ పై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం మార్క్ఫెడ్ ఇతర సంస్థల ద్వారా అందిస్తున్న యూరియా సొసైటీలకు 60!! , మిగిలిన రిటైల్ షాపులకు 40 శాతం కేటాయిస్తున్నప్పటికీ వాటితో రైతులు అవసరాలు తీరడం లేదన్నారు. కొన్ని కంపెనీల యాజమాన్యాలు రిటైల్ షాపులకు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు యూరియా లింకు పెట్టడంతో విధి లేని పరిస్థితుల్లో అవసరం లేకున్నా ఆ మందులను షాపుల యజమానులు తమకు అంట కడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చెక్కు పంపిణీ

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో మృతి చెందిన తాజ్పూర్ గ్రామానికి చెందిన ఎస్.కె జహంగీర్ కుటుంబ సభ్యులను బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి ప్రభుత్వం నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా ఇవ్వాలని అడిగినందుకు అరెస్టులు చేస్తారా..?

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:

సీఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన నేపథ్యంలో కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు 19వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూర్ణచందర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ స్టేషన్ కు వెళ్లి వారిని పరామర్శించారు. యూరియా ఇవ్వడం చేతగాని ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అరెస్టు చేస్తారా అంటూ.. ప్రశ్నించారు. యూరియా కోసం ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరికాదన్నారు. రైతులను లైన్లో పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టూ టౌన్ సీఐతో మాట్లాడి బీఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు హుస్సేన్, రమణ, ఖాజా భక్ష్, సుందర్ పాసి,అశోక్, భాషిర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సభకు తరలిన నాయకులు

రుద్రంపూర్, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి భద్రాద్రి కొత్తగూడెం పర్యటనలో దామరచర్లలో జరిగిన భారీ బహిరంగ సభకు ఐఎన్టీయూసీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఆధ్వర్యంలో తరలిన నాయకులు కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం దామరచర్ల లో భారీ బహిరంగ సభ లో పాల్గొన్నారు, వారితోపాటు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, సూపర్వైజర్లు,డీఎల్ఆర్ కార్మికులు,మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేశారు.



# ఏరియాలో ఐఆర్టీఎస్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పర్యటన

రుద్రంపూర్, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:





సింగరేణి కొత్తగూడెం ఏరియాను ఐ.ఆర్.టి.ఎస్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే షిఫాలి కుమార్ బుధవారం సందర్శించారు. ఏరియా జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్ఛంతో, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా షిఫాలి కుమార్ ఐ.ఆర్.టి.ఎస్ ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి, జేవిఆర్ సిహెచ్పిలలో రైలు సర్వీస్ ద్వారా బొగ్గు రవాణా గురించి కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజుతో పాటు ఎస్ఓటు జిఎం జీ.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, ఆర్.సి.హెచ్.పి ఎస్ఈ (ఈ అండ్ ఎం) షైక్ కరీముల్లా ఇతర రైల్వే అధికారులు, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్కు సన్మానం

కొత్తగూడెం, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:





కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న ఎస్సీ ఎస్టీ అధికారులు అందరూ కలిసి నూతనంగా నియమితులైన డైరెక్టర్ మోకాళ్ళ తిరుమల రావు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. చంద్రమోళీ, డిజీయం, మాళోత్ రాంబాబు, సీనియర్ అండర్ మేనేజర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కనకయ్య, బి. సైదులు, ఏజీఎం, డీజీఎంలు వెంకటేశ్వర్లు, సతీష్ బాబు, హతీరాం, సునీల తో పాటుగా మైనింగ్ విభాగం అధికారులు, ఈఅండ్ఎం విభాగం అధికారులు, జియాలజీ విభాగం అధికారులు, పర్సనల్ విభాగం అధికారులు, సివిల్ విభాగం అధికారులు, ఐటీ విభాగం అధికారులు, మెయిన్ హాస్పిటల్ డాక్టర్ లు, ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.

# వినాయక మంటపంలో ప్రత్యేక పూజలు

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:



వర్తక సంఘం ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రులలో భాగంగా 8వ రోజు పందిరి యందు వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు జరిగినవి, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును చేసుకున్నారు, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, మరియు వెయ్యి మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా మండపంలో చిన్నారులు భగవద్గీత, భక్తి గీతాలు పాడారు, చిన్నారులందరికీ పెన్ను బాక్సులు ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, వర్తక సంఘం అధ్యక్షుడు పెండ్యాల కృష్ణమూర్తి,స్టేజి ఆర్గనైజర్, కంటాల రిత్విక్, కొత్తగుండ్ల సుబ్బలక్ష్మీ, కుటుంబరావు, చవ్వ సంతోష్ కుమార్, వంకదారు ఇందిరా,దీప్తి సౌజన్య, హరీష, నాగ, సునీత, మోనిక, విజయ, సంకా రమ, భువన, బిందు, ర్యూస్సీ, పద్మజ, సరోజ, రాణి, నాగలక్ష్మీ, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరంలోటు

- సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:



ఉన్నందాస్ గడ్డ శాఖ వన్ సిపిఐ కార్యదర్శి సూరిమేనేని జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాష అన్నారు. ఉన్నం దాస్ గడ్డ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపిల అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంస్మరణ సభలోవారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సిపిఐ శాఖ సెక్రెటరీగా కొనసాగుతూ అనేక ఒడిదుడుకులు ఎదురైన తను నమ్మిన సిద్ధాంతం కోసం ,తానున్న ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన సూరిమేని జనార్ధన్ మరణం ఆయన కుటుంబానికే ,పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం మనమందరం కట్టుబడి ఉండి ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. అనంతరం ఆయన స్నేహితులు సూరినేని కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేసిన పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ ,కంచర్ల జములయ్య ఎస్కె ఫయుం జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు , మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపి, ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో పాము కలకలం...

- భయమే అసలు ప్రమాదం అవగాహన అనివార్యం: సంతోష్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వోకేషనల్ ఎలక్ట్రికల్ తరగతి గదిలోకి పాము రావడంతో ఒక్కసారిగా విద్యార్థులు ఉపాధ్యాయులు భయంతో పరుగులు తీశారు. కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్ వెంటనే ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు కొత్తగూడెం కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ జిమ్ సంతోష్ కు సమాచారం ఇవ్వగా ప్రాక్టికల్ మెటీరియల్ లో దూరిన పామును వెతికి చాకచక్యంగా పట్టుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు అనంతరం జిమ్ సంతోష్ వారికి పాము పట్ల భయం కన్నా అవగాహన మిన్న అని, పర్యావరణానికి పాముకు గల అనుబంధాన్ని పాముతో మనకు గల అవసరాన్ని, విష సర్పం కాటు కు తక్షణ చర్యలను భయమే ప్రమాదమని అవగాహన కలిగి ఉండాలని వారికి వివరించారు.



# కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తిన ప్రతిపక్ష పార్టీల నాయకులు

- యూరియా కొరతతో రైతులు చిమడబెట్టుకుంటున్నారు
- పైత్యరోగికి పంచదార చేదు అన్నతీరున ప్రసంగాలు
- ఇందిరమ్మ ఇళ్ళు మంజూరులో అర్హులైన నిరుపేదలకు అన్యాయం

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 03(ప్రభాతవార్త):**




కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతీరుపై భారత రాష్ట్ర సమితి పార్టీ, భారతీయ జనతా పార్టీల అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలోని ఇంద్రమ్మ ఇళ్ళు గృహప్రవేశాల కార్యక్రమాలకు బుధవారం విచ్చేసిన సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను, బిజెపి పార్టీ నాయకులను, సిపిఎం పార్టీ నాయకులను స్థానిక పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించారు. బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు జబ్బూరు రమేష్. బిఆర్ఎస్ పార్టీ



అన్నపురెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటున్నా... ప్రభుత్వం. ప్రతిపక్ష నాయకులపై అక్రమ అరెస్టుల వంటి చర్యలు ఎందుకు పాల్పడుతోందని ! నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా సమస్యలపై గళంమెత్తుతారనే భయంతోనే ఇటువంటి చర్యలకు పూనుకొంటుందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయంలో ఏర్పడిన యూరియా కొరతతో రైతులు చిమడబెట్టుకుంటున్నారని. ఇందిరమ్మ ఇళ్ళు ఎంపికలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేసిందని. ఇందిరమ్మ గ్రామ కమిటీలకు బాధ్యతలు అప్పగించి. పార్టీకి అనుకూలమైన వారికే ఇళ్ళు మంజూరు చేసిన అనేక సంఘటనలు. గ్రామాల్లో నెలకొందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు, రైతులకు టాలాటోలీ మాటలతో టలాయించుకుంటోందని. పైత్యరోగికి పంచదార చేదు అన్నతీరున బహిరంగ సభల్లో కాంగ్రెస్ నాయకులు ఊకదంపుడు ప్రసంగాలు ఉన్నాయని. ప్రతిపక్షాల నాయకులు ఎద్దేవా చేశారు. సీఎం బహిరంగ సభకు నయానా భయానాలతో మహిళలను సమీకరించి తీసుకెళ్ళినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు. నల్లేరుతో నలుగు పెట్టుకున్నట్లు. రాష్ట్రంలో ఏర్పడిన యూరియా కొరతతో రైతుల పరిస్థితి ఉందని. నాయకులు భారత రాంబాబు, మెగిలి రామకృష్ణ, నాగండ్ల నరసింహారావు, జంగిలి వెంకటరత్నం, పలువురు నాయకులు ప్రభుత్వం పై మండిపడ్డారు.




# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లో సమాజ భాగస్వామ్యం అవసరం..

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**




మండలంలోని శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ పుట్టినరోజు సందర్భంగా శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి సీనియర్ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని వారికి ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నారని సమాజంలోని స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చే విధంగా సహాయ సహకారాలు అందించాలని అందులో భాగంగానే బుధవారం విద్యార్థిని విద్యార్థులకు షూ అందించడం జరిగిందని, రానున్న రోజుల్లో టై బెల్ట్ లు అందిస్తామని గతంలో కూడా లగడపాటి రమేష్ చంద్ ఈ పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధిలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ హెడ్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు విద్యార్థులకు షూ పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని తెలియజేశారు.

# త్రివేణి విద్యార్థులు యోగా పోటీలలో మేటి

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి విద్యార్థులు సింగరేణి స్కూల్ వేదికగా ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా ఒలంపిక్ అసోసియేషన్ వారు నిర్వహించిన యోగ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి నందుకుగాను యోగా గురువు గమలాపురం సత్యనారాయణ గారు ప్రశంసా పత్రాలు, పసిడి, వెండి ,రజతం పథకాలతో విద్యార్థులను సత్కరించారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులను అభినందిస్తూ వివిధ రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సి ఆర్ ఓ




మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, సౌజన్య పాల్గొన్నారు.

# కొత్వాల నాయకత్వంలో సీఎం సభకు తరలిన నాయకులు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

చంద్రు గొండ లో బుధవారం జరిగిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వం లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పాల్వంచ నుండి భారీ జన సమీకరణ జరిపారు. పాల్వంచ మండల, పట్టణాల నుండి సుమారు 4వేల మంది మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చంద్రుగొండ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, జాలె జానకి రెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, వై. వెంకటేశ్వరరావు, బాదర్ల



జ్యోషి, కందుకూరి రాము, పైడి పల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, అడ్వకేట్ శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపంలో అన్నదానం

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**



7 వ రోజు ధరావత్ కృష్ణ బజార్ లో వరసిద్ధి వినాయక మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ పార్వతీదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. గ్రామంలోని రైతాంగం సస్యశ్యామలంగా సమృద్ధిగా పసిడి పంటలు పండి పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ వక్రతుండా వినాయక స్వామివారిని మనస్పూర్తిగా ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ధరావత్ బిక్కులాల్ దంపతులు, ధరావత్ శంకర్ శ్రీదేవి



దంపతులు కమిటీ సభ్యులు భూక్యా రజనీకాంత్, ధరావత్ యాకుబ్, ధరావత్ ప్రసాద్, ధరావత్ కిషన్, ధరావత్ రవి, జాటోత్ శ్రీహరి పాల్గొన్నారు.

# బీజేపీ నేత పానిశెట్టి వెంకటేశ్వర్లు ముందస్తు అరెస్ట్

**పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో, బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లును పాల్వంచ పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షం బీ.ఆర్.ఎస్ అయిన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈ జిల్లాలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులెవరినీ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయలేదు. దీని ద్వారా కాంగ్రెస్ - బీ.ఆర్.ఎస్ పార్టీలు ఒకటే అన్నది స్పష్టమవుతోంది. ప్రజల



పక్షాన నిజంగా పోరాడేది కేవలం బీజేపీ పార్టీ మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం భయపడి, ఏ ప్రభుత్వ కార్యక్రమం ఉన్నా ముందుగా బీజేపీ నాయకులనే అరెస్ట్ చేస్తోంది" అని విమర్శించారు. అలాగే ఆయన మాట్లాడుతూ -"ఇప్పటికైనా ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ - బీ.ఆర్.ఎస్ ఒకటే. ఉమ్మడి జిల్లాకు కాంగ్రెస్ మూడు మంత్రిత్వ పదవులు ఇచ్చినప్పటికీ, అభివృద్ధి మాత్రం పూర్తిగా విఫలమైంది. అనేక సమస్యలు పరిష్కారం కాలేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారు" అని తెలిపారు.

# వర్షం పడితే చెరువులా మారే ప్రభుత్వ పాఠశాలలు

## వర్షం పడితే చెరువులా మారే ప్రభుత్వ పాఠశాలలు

**ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో అధికారుల నిరక్ష్యం బహిర్గతం**

*ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 3:*





మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల దయనీయ పరిస్థితిని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నిర్వహించిన సర్వే బహిర్గతం చేసింది. కమలాపురం జిల్లా పరిషత్ పాఠశాల సహా చిరుమ్రరి, పమ్మి, కిష్టాపురం, లక్ష్మీ మ్మపురం గ్రామ పాఠశాలల్లో నిర్వహించిన పరిశీలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు వెలుగులోకి వచ్చాయి.ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మరీ దారుణంగా మారింది. విద్యార్థులు చదువు కోవడానికి వచ్చిన పాఠశాలలు వర్షం పడితే చెరువులా మారుతున్నాయి. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది. పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచకపోవడం వల్ల వంటశాలల్లో సరైన భోజనం అందడం లేదు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు, అటెండర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల చదువు మరింత దెబ్బతింటోంది" అని మండిపడ్డారు."పాఠశాలల నిర్వహణలో అధికారులు పూర్తిగా నిర్వీర్యంగా వ్యవహరిస్తున్నారు. సమస్యలు ఎప్పటినుంచో కొనసాగుతున్నా పట్టించుకునే వారు లేరు. విద్యార్థుల భవిష్యత్తుతో ఇలా ఆటలాడటం తీవ్రంగా ఖండనీయం" అని ఆయన విమర్శించారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని, లేకపోతే ఉద్యమాలు ముదురుతాయని ఎస్ఎఫ్ఐ నేతలు హెచ్చరించారు.

## నేరడలో గణేష్ మండపం వద్ద అన్నదానం

*చింతకాని, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేరడ గ్రామంలో బీసీ కాలనీ నందు లక్ష్మీగణపతి యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీర్వచనాలు పొంది అన్నప్రసాదాన్ని స్వీకరి ంచారు. ప్రతిసంవత్సరం ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహి ంచుకుంటున్నట్లు ఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల కృష్ణమూర్తి, గోగుల వెంకన్న, బత్తుల రాధకృ ష్ణ,శివాజి బత్తుల శివనాగరాజు, చిన్నగోపి, పెద్దగోపి,తిరపతిరావు, బత్తుల కృష్ణ, ఆశోక్, వెంకన్న, శంకర్‌రావు, వెంకట్రావు మక్కాల నాగరాజు పాల్గొన్నారు.

మేనేజర్ నర్సింహారావు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన రైల్వే సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ శిఫాలికుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 03 :*





సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రైల్వే సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ శిఫాలికుమార్ బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేసీహెచ్‌పీ, కేపీయూజీ అండర్‌గ్రౌండ్ మైన్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేసీహెచ్‌పీకి గనుల నుంచి వచ్చే బొగ్గు బెల్ట్ సిస్టం ద్వారా బంకర్‌కు, అక్కడి నుంచి రైల్వే వాగన్లలోకి లోడింగ్ అయ్యే అత్యాధునిక సాంకేతిక ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సింగరేణి రైల్వే అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బొగ్గు నాణ్యత కోసం పాటిస్తున్న పద్ధతుల గురించి, బీటీపీఎస్‌కు రైల్వే మార్గం ద్వారా బొగ్గు రవాణా కోసం ఏర్పాటుచేస్తున్న ట్రాక్‌లైన్ నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, కొత్తగూడెం ఏరియా రైల్వే ఆఫీసర్ రాజేంద్రబాబు, కేపీయూజీ పీవో వీరభద్రరావు, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, కేపీయూజీ

## ఈపీ అపరేటర్‌లకు పదోన్నతుల కోసం ఇంటర్వ్యూలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 03 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు బుధవారం కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న తగిన అర్హతగల డీగ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు అంతర్గత సీగ్రేడ్ ఆపరేటర్లుగా పదోన్నతుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో పనిచేస్తున్న, 2సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి దరఖాస్తు చేసుకున్న డీగ్రేడ్ ఆపరేటర్లు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, మౌఖిక, ప్రాక్టికల్ టెస్టులు నిర్వహిచామని, గురువారం కూడా ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, ఏజీఎం(పర్సనల్) రాజేంద్రప్రసాద్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పీకేఓసీ పీవో వీరభద్రుడు, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, డీవైఎస్ఈ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఈఈ సతీష్, శ్రావణ్‌కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్యం పనులు

*బోనకల్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామపంచాయతీ నందు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అనేకచోట్ల నీరు నిల్వ ఉండి దోమల



ఉధృతికి కారణం అవుతుంది దీనివలన గ్రామంలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు,వ్యాధులు వ్యాపిస్తాయని గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ అధికారి ఆగి ఉన్న నీటి నిల్వను జెసిపి సహాయంతో తొలగించారు. గురువారం గ్రామంలో అన్ని బజార్లకు బ్లీచింగ్ చల్లించడం జరుగుతుందని దోమల మందు పిచికారి కూడా చేయడం జరుగుతుందని పారిశుద్ధం పనులకు గ్రామ ప్రజలు సహా సహకారలు అందించిలని సహకరించిన గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు

## ముదిగొండ మండలంలోని ఏడు గ్రామాలకు ఎంపీ ల్యాండ్స్ బోర్ల మంజూరు.

*ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 3:*

ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సహకారంతో ముదిగొండ మండలంలోని ఏడు గ్రామాలకు ఎంపీ ల్యాండ్స్ బోర్లు మంజూరు అయ్యాయి. ఈ మేరకు రూ.5,60,000 నిధులు కేటాయించగా, ఒక్కో గ్రామానికి రూ.80,000 చొప్పున కేటాయింపు జరిగినట్లు సమాచారం.లబ్ధి పొందిన గ్రామాలు వల్లభి, బాణాపురం, కమలాపురం, గందసిరి, చిరుమరి, పమ్మి, మేడపల్లి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దేవరపల్లి అనంత రెడ్డి పిలుపునిచ్చారు.

## ఓపెన్ టెన్త్ - ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడగింపు

*జనగామ టౌన్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :*

చదువుమధ్యలో మానివేసిన వారికి తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్‌తో పాటు ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసేందుకు ప్రభుత్వం చక్కని అవకాశం కల్పిస్తున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు.2025-26 విద్యాసం వత్సరానికి గాను పదవ తరగతి ఇంటర్మీడియట్‌లలో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు.అంతేగాక ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 7వ తేదీ వరకు 10వ తరగతికి 100/ రూపాయలు, ఇంటర్మీడియట్‌కి 200/రూ.లు. అపరాధ రుసుముతో ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు.జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పూర్తి వివరాలకు యం.శంకర్ రావు, ఉల్లాస్, టి.ఓ.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ సెల్ నెంబర్ 8919606868ను సంప్రదించాలన్నారు.

# ఎటపాకలో వైభవంగా విఘ్నేశ్వరుని మహోత్సవాలు

**-ఘనంగా అన్నదానం, నిమజ్జోనోత్సవ కార్యక్రమాలు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణానికి కూతవేటు దూరంలో గల ఎటపాకలోని స్టోర్‌లైన్‌లో స్ట్రీట్‌కింగ్స్ ఆధ్వర్యంలో వైభవంగా విఘ్నేశ్వరుని మహోత్సవాలు జరిగాయి. విఘ్నేశ్వరుని చివరి రోజు అన్నదానం కార్యక్రమం, నిమజ్జనోత్సవ కార్యక్రమాలు జరిగాయి. భూక్యా భారతి జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు భూక్య బాల్య, కిషోర్ దంపతులు, కిరణ్ దంపతులు అన్నప్రసాద వితరణ గావించారు. అనంతరం జరిగిన లడ్డూపాట రసవత్తరంగా సాగగా భూక్య బాల్య హెచ్చుపాటదారుగా రూ.15,300లకు పాడుకుని స్వామి వారి లడ్డూని కైవసం చేసుకున్నారు. అనంతరం విఘ్నేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఆశీనులు చేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యువతి, యువకుల నృత్యాలు, డప్పు చప్పుళ్ళు, టపాసు, బాణాసంచా పేలుళ్ళ నడుమ సాగిన ఈ ఊరేగింపు అంబురాన్నంటింది. వాహనంలో ఆశీనులు విఘ్నేశ్వరుడికి మహిళా భక్తులు బిందెలలో నీళ్ళు తీసుకుని వచ్చి





ట్రాక్టర్ ముందు ఆగబోసి కొబ్బరి కాయకొట్టి, హారతులు ఇచ్చి నీరాజనం పలికారు. వెళ్ళి రావయ్య విఘ్నేషా ... విఘ్నాలను తొలగించి గణేషా అంటూ వేడుకున్నారు. కమిటీ సభ్యులందరూ మహోత్సవాల్లో తెలిసి తెలియక చేసిన అపరాదలను మన్నించుస్వామి ... మమ్మల్ని చల్లంగ చూడు స్వామి అంటూ స్వామి వారి ముందు ముట్టకాయలు వేసుకుని గుంజిళ్ళు తీసారు. చివరిగా విఘ్నేశ్వరుడికి గోదావరి వద్దకు తీసుకుని బాధాప్తహృదయాలతో గంగమ్మ ఒడికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదా ఆదిత్య, భూక్య కిరణ్, ఆకుశెట్టి రాము, కురినాల నాగేంద్ర, సంతపూరి శ్రీను, కొరకాసు ఫణీంద్ర, మోత్కూరు శ్యామ్, మేకల వెంకటేశ్వర్లు, సంగం బాలు, సూదిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పుట్టి దామోదరం, సంతపురి వెంకట్ (నాని), యెర్రంశెట్టి నవీన్, సంగం రాము, దార్ల బాలరాజు, బానోత్ జయంత్, సొల్లేటి శ్రీశ్రీ, మోత్కూరు సాయి, భూక్య గోపి, పెద్దినేని పవన్, దార్ల రాము, ఉదయ్, విమల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఏడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి నశించాలి

**-బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్**




**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మండల కేంద్రంలోని రైతు సహకార భవన్ చర్ల సొసైటీని బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ మట్టినే నమ్ముకుని ఉన్న రైతన్నలు ధాన్యం పండించే క్రమంలో లక్షల రూపాయలను వడ్డీలకు సైతం లెక్కచేయకుండా అప్పులు తెచ్చి తిని తినక ఆరుగాలం కష్టించి ఆ పైసలను తను పండించే పంటపై దార పోస్తారని పంట చేతికి రావడం కోసం ఎరువులను పై మందులను పిచికారి చేస్తేనే తప్పా ఆ పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. మరి అలాంటి సమయంలో రైతన్నలకు (యూరియా) ఎరువు బస్తాలు అందుబాటులో లేకపోవడంతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పులు అరిగేలా సొసైటీలా చుట్టు తిరుగుతున్నారని ఇందుకు కారణం కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని అయన మండిపడ్డారు. తక్షణమే రైతులకు సరిపడా (యూరియా)నూ ఇతర ఎరువులను అందుబాటులోకి తెచ్చి రైతన్నలను కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి లోబడి బాదిత రైతాంగాన్ని మొత్తం పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమ బాట పడతామని తద్వారా రైతాంగాన్ని కాపాడుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల కోశాధికారి జహురుద్దీన్, ఈసీ మెంబర్ మడివి నందకిషోర్, సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్ కుమార్, బాదిత రైతాంగం, పాల్గొన్నారు.

# చేతికందిన పంటను పీకేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సారపాక, ప్రభాతవార్త :**


మండలంలోని చెరువు సింగారం గ్రామానికి చెందిన తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తి పంటను పీకేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,బూర్గంపాడు పోలీసులకు, తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పట్టాలు ఇచ్చిన సాగు భూముల్లో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆయన విమర్శించారు. తాటి కాసులమ్మ అనే ఆదివాసీ గిరిజన ఒంటరి మహిళ, ఐదుగురు అడపిల్లలతో జీవిసు ఆమె 2007సంవతసరంలో నాలుగు ఎకరాల పోడు భూమికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు కోసం దరఖాస్తు చేసుకుందని, 2009 సంవత్సరంలో అటవీ హక్కుల జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి హక్కు పత్రం ఇచ్చిందని, కానీ సెప్టెంబర్ 1 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లయిన కోండ్రు నాగరాజు, రామ్మూర్తి లు తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తి చేనులో అక్రమంగా చొరబడి పత్తి మొక్కలు పీకేసారని ఆరోపించారు. దీంతో పత్తి పంట పై ఆధారపడి జీవిస్తున్న కాసులమ్మకు తీవ్ర నష్టం వాటిల్లిందని, పోలీసులు, రెవిన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో,మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకుడు రాయల వెంకటేశ్వర్లు, సర్ప సత్యనారాయణ, సర్ప ముత్తయ్య, సున్నం లక్ష్మయ్య, మలం రోజా, సోయం వీరస్వామి, మడకం వీరస్వామి, కనితి మాస్, కుర్స సుజాత, సున్నం లక్ష్మి, సున్నం కృష్ణ, సర్ప శాంతి, తదితరులు పాల్గొన్నారు..






# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# దేవస్థానం ఈవోను కలిసిన సాయి బాబా ఆలయ కమిటీ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన కే.దామోదర్ రావు ను భద్రాచలం సాయిబాబా ఆలయ కమిటీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, సెక్రెటరీ అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొని శ్రీ సాయిబాబా వారి మందిరానికి రేపు గురువారం విచ్చేయమని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం పర్ణశాల పిహెచ్‌సి పరిధిలో గల గౌరారం సబ్ సెంటర్లో గల బాలికల ఆశ్రమం పాఠశాలలో డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి,హ్యాండ్ వాషింగ్ గురించి వివరించారు. పిల్లలకు చిరు వ్యాధులతో ఉన్న వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం, జ్వరం ఉన్నవాళ్ళకి రక్తపూతలు చేయడం, ఆ గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే చేయడం ఇంటింటి సర్వే చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. పిల్లలు వాడుకునే కుండీలను రెండు మూడు రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించడం కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మోతిరు, వార్డెన్ పూనం లక్ష్మిపతి, హెచ్ఎ నాగేశ్వరరావు, ఏఎన్ఎం సారిక, ఎంఎల్‌హెచ్ పి.శిరీష, ఆశ పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నివారణకు ప్రత్యేక అవగాహన

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, ఖమ్మంలో సైబర్ క్రైమ్, ఇన్ఫర్మేషన్ అండ్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో డిజిటల్ యుగంలో సైబర్ భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం వాడకంలో జాగ్రత్తలు పాటించకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నాయని, అలాంటి సమస్యలను ఎదుర్కోకుండా ముందుగానే అవగాహన కలిగి, సురక్షిత పద్ధతులను అనుసరించడం ద్వారా మనం మన డేటా వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఆర్ వి ఫణిందర్ డిఎస్పి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఖమ్మం మాట్లాడుతూ.. ఈ డిజిటల్ యుగంలో, సైబర్ క్రైమ్ అనేది మనందరిని ప్రభావితం చేసే ఒక పెద్ద ముప్పుగా మారింది. ఫిషింగ్, హ్యాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి నేరాలు రోజూ పెరుగుతున్నాయని , వీటిని ఎదుర్కోవడానికి అవగాహన జాగ్రత్త ముఖ్యమైనవి ఉన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ.. ఈ ఆధునిక డిజిటల్ యుగంలో, సాంకేతికత ఇంటర్నెట్ వాడకం మన జీవితాల్లో కీలక భాగంగా మారింది. ఇది మనకు అసంఖ్యాకమైన అధ్యయన, కమ్యూనికేషన్, మరియు అభివృద్ధి అవకాశాలను అందించినప్పటికీ, కొన్ని ప్రమాదాలను కూడా ఎదుర్కొంటుంది, వాటిలో ముఖ్యమైనది సైబర్ క్రైమ్, ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం, విద్యార్థినులకు సైబర్ భద్రత, ఆన్‌లైన్ లో సురక్షిత ఆచరణలు, సైబర్ నేరాలకు సంబంధించిన చట్టపరమైన ఫలితాల గురించి తెలుసుకోవడం




కోసం నిర్వహించబడింది తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, సైబర్ క్రైమ్ ఎస్ఐ లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, కళాశాల కు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.






## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది: వడ్డెబోయిన

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



ప్రతిఏటా ఎంతో వైభవ్వేతంగా జరిగే గణేష్ నవరాత్రులు కేవలం మతపరమైన వేడుకలు మాత్రమే కావని అవి భక్తి సేవ భావాలను చాటిచెప్పే గొప్ప పండుగని అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మ్మం నగరం 25 డివిజన్ లోని పలు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గణేష్ మండపాలలో జరిగిన అన్నప్రసాద వితరణను రాష్ట్ర వీతీది ద్ధి ఉప అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ వడ్డెబోయిన ఇందిరా నరసింహారావు దంపతులు ప్రారంభించారు ఈ సందర్భంగా గణేష్ మండపాల వద్ద జరిగే పూజలు సంస్కృతిక కార్యక్రమాలు తో పాటు గణేశుడు కళ్యాణం అన్నదాన కార్యక్రమాలు గణేష్ నవరాత్రులకు ప్రత్యేక శోభాను తీసుకొస్తున్నాయన్నారు శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నప్రసాన్న వితరణ చత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ కళ్యాణ అనంతరం జరిగిన ఊరేగింపులో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ రాకుండా కృష్ణ అనిశెట్టి గిరి బండారి శ్రీనివాసరావు నాగిశెట్టి రాధాకృష్ణ మార్గాని వెంకట, గణేష్ కమిటీ సభ్యుల, లీ నాగభూషణం, గార్ల వెంకన్న భరణి,శ్రీకర్, బాబురావు, హరీషు,సాకేదు, రాహుల్ సాయిరాం, అచ్యుతా ప్రసాదు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

---

## 19వ డివిజన్‌లో మహా అన్నదానంలో పాల్గొన్న చామకూరి

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని సంబద్రి నగర్ లో మూడు, నాలుగు గణపతుల దగ్గర అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమానికి 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆ గణేష్ నికి ప్రాలవాలవేని దర్శించుకుని డివిజన్ లో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమానికి భారీగా జనాలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, భాస్కర్, నర్సి రెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, గణేష్, రెడ్డి, లక్కీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన పేదల సొంతింటి కల...

- పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం
- బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

**చంద్రుగొండ సెప్టెంబర్ 3 – ప్రభాతవార్త:**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు.ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు.గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.





# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 03 ః



మణుగూరు మండలంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. తొలుత మండలంలోని తిర్లాపురం గ్రామపంచాయతీలో రూ.20లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని వైఎస్సార్ నగర్ నందు రూ.22లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంఈవో స్వర్ణజ్యోతి, పీఆర్ఏఈ రామారావు, మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ వైస్ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, సెక్రెటరీ గట్టయ్య, టీవీ సుబ్బారెడ్డి, కనకలక్ష్మి, గుండగాని నాగేశ్వరరావు, రవీందర్రెడ్డి, ఎంవీ.రహీంపాష, సీతయ్య, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూకంటికి కండువా కప్పిన కేటీఆర్

**- భద్రాద్రి జిల్లాలో బీఆర్ఎస్లో భారీ చేరికలు**

**- మాజీ ఎమ్మెల్యేరేగా ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నుంచి వలసలు**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 03 ః



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ నుంచి బుధవారం భారీఎత్తున బీఆర్ఎస్లోకి చేరికలు జరిగాయి. మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ సీనియర్ నేత పూకంటి ప్రభాకర్రావు అనుచరగణం 300మంది పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఎర్రవల్లి ఫామ్హౌస్లో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూకంటిని గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి భద్రాద్రి జిల్లాలో పర్యటించినరోజే తన సొంతపార్టీ అనుబంధ కార్మికసంఘం నుంచి ఇంతపెద్దఎత్తున బీఆర్ఎస్లోకి వలసలు పోవడం గమనించదగ్గ విషయం. కోల్బెల్ట్ ఏరియాలో పార్టీ బలోపేతం కోసం కృషిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును ఈ సందర్భంగా కేటీఆర్ అభినందించారు. పార్టీ పూర్వవైభవం కోసం మరింత కష్టపడాల్సిన నేపథ్యంలో పార్టీ విధానాలపట్ల ఆకర్షితులై బీఆర్ఎస్ గూటికి చేరడం శుభపరిణామంగా భావిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటేందుకు ప్రతిఒక్కరు సంసిద్ధులై ఉండాలని కార్యకర్తలకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక సమస్యలపట్ల చిత్తశుద్ధితో పనిచేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని భవిష్యత్తులో పార్టీలోచేరిన ఐఎన్టీయూసీ నేతలకు టీబీజీకేఎస్లో సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ పూకంటి ప్రభాకర్కు హామీనిచ్చారు. తనపై నమ్మకంతో పార్టీలో చేరేందుకు ముందుకువచ్చిన పూకంటి ప్రభాకర్ బృందాన్ని జిల్లా అధ్యక్షులు రేగా కాంతరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్మికసంఘంతో కలిసి పనిచేసి పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రయాణించేస్తామని కాంతారావు వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, దర్శి వీరభద్రయ్య, కాపా శివాజీ, శంకర్, మోహన్రావు, బానోత్ కృష్ణ, వర్మ, బాలాజీ, ఎస్.రామారావు, గంగాధర్, ఇంత్యాజ్పాష, బిక్కసాని రవి, బాబూలాల్, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 03 ః



అక్రమంగా ఎస్టీహోదాలో చొరబడిన లంబాడాలను వెంటనే తొలగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ డిమాండ్ చేశారు. మణుగూరు మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఆసంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్టీ హోదాలో అక్రమంగా చొరబడిన లంబాడాలను తొలగించే వరకు, ఆదివాసీ హక్కుల కోసం న్యాయపోరాటం సాగిస్తామన్నారు. తెలంగాణ ప్రాంతంలో లంబాడాలు డీనోటీఫైడ్ ట్రైబల్స్గా మాత్రమే పేర్కొన్నారని, ఎస్టీ హోదా లేదన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మడి రమేష్, సోలం రమేష్, గన్నెబోయిన రాజ్తరుణ్, వంకా శేఖర్, మడకం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**- మణుగూరు మండల బీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 03 ః



ఇటీవల కురుస్తున్న వర్షాలవల్ల పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని మణుగూరు మండల బీఆర్ఎస్పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన బుధవారం స్థానిక బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్షాలవలన, గోదావరి వరదల వలన దెబ్బతిన్నటువంటి పత్తిపంటకు ఎకరాకు రూ.50వేలు, వరిపంటకు ఎకరాకు రూ.30వేలు తక్షణమే రాష్ట్రప్రభుత్వం రైతులకు చెల్లించాలన్నారు. వర్షాలవల్ల దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారం అందజేయాలని, కూలిపోయిన ఇండ్లకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసి నిర్మించాలన్నారు. వర్షాలవల్ల దెబ్బతిన్న రోడ్లకు కూడా తక్షణమే బాగుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కుంటా లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నూకారపు రమేష్, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, జావిద్పాష, శ్రీను, రామారావు, రాజ్కుమార్, రమణ, వెంకన్న, బోశెట్టి రవి, గుర్రం సృజన్, రంజిత్ పాల్గొన్నారు.




# విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలి

**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్డేలో ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 03 ః



విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్యప్రకాష్, శేషుబాబు, డిగ్రీకళాశాల వైస్ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా, రమేష్బాబు, వీణా, రామతిరుపతి, పొక్కిలి భాస్కర్రావు, సాంబమూర్తి, అశోక్, శివకుమార్, నాగిరెడ్డి, శిరీష, సతీష్, నవీన్, శ్రీకళ, స్రవంతి, స్నేహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న**

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3:



స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో బుధవారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వీది విధనలపై పార్టీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.త్వరలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన ప్రతి కార్యకర్త పార్టీ నిర్ణయానికి,పార్టీ గెలుపుకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్,కార్యవర్గ సభ్యులు దడిగల వెంకన్న,కల్తి వెంకటేశ్వర్లు,మడివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యగూడెం ఓసికి ప్రత్యేక గుర్తింపు

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త:**

సింగరేణిలో నిర్వహించినటువంటి 55వ వార్షిక రక్షణ వారోత్సవాల్లో ఇల్లందు ఏరియా కేవైసి కి ప్రత్యేక గుర్తింపు బహుమతి రావడం పట్ల ఏరియా జిఎం ఈ కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బుధవారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ గని నందు అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కే.ఓ.సి. గని మేనేజర్ పి.శ్రీనివాసరావు హాజరైన మాట్లాడుతూ, సింగరేణి స్థాయి 55వ వార్షిక రక్షణ వార్షికోత్సవాల బహుమతుల ప్రధానం కార్యక్రమం శ్రీరాంపూర్ లో నిర్వహించారన్నారు. దానిలో బాగంగా ఓ.సి మైన్స్ గ్రూప్1 లో ట్రస్ట్ ఏరియా ఓ.సి గా మొదటి బహుమతి కోయగూడెం ఓ.సి కి దక్కటం చాలా సంతోషంగా ఉంది అన్నారు. సిబ్బంది, అధికారులు ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా గనికి కేటాయించిన ఉత్పత్తితోపాటు రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఇతర గనులకు ఆదర్శంగా నిలుస్తు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సింగరేణికి మరింత మంచి పేరు తీసుకురావాలని గని అధికారులను ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యు.బ్రహ్మాం, అడిషనల్ మేనేజర్ రవి కుమార్, సీనియర్ అండర్ మేనేజర్ కే.నరసింహ రావు, వెల్ఫేర్ ఆఫీసర్ అశోక్, గుర్తింపు సంఘం నుంచి కే.వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్యసంఘం నుంచి బి.నాగేశ్వర రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికులకు ఉచిత వైద్యం అందించాలి : టీ యూ సీ ఐ

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

సింగరేణిలో సులబ్ కాంప్లెక్స్ కార్మికుల దుర్గంధపువాసనలో జీవిస్తున్నారని వారిని కూడా కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని సింగరేణి అధికారులను రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు.బుధవారం సులబ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం స్థానిక ఎల్లన్న భవనంలో కుసుమ మధు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా చలో ప్రజాభవన్ కు ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 12న చలో ప్రజాభవన్ కి సులబ్ కార్మికులు తరలిరావాలన్నారు. సింగరేణిలో 226 సులబ్ కాంప్లెక్స్ లు ఉన్నాయన్నారు. ఈ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత దుర్గంధపూ వాసనలో సులభ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కార్మికులకు వైద్య సదుపాయంతో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మిక సంఘాలు అనేక ఆందోళనలు చేస్తున్న సింగరేణి అధికారులు నిరక్ష్యమ్ముగా వ్యవహరిస్తున్నారని వారన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు సులభ కార్మికులకు కల్పించాలని సింగరేణి అధికారులను కోరారు. ఈ సమావేశంలో, టియుసిఐ ఇల్లందు ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం సులభ కార్మికులు చంద్రు దుర్గారావు ఇస్తారి నరసమ్మ శోభ శారద లక్ష్మణ్ విజయ్ పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**ఇల్లందు అర్బన్,సెప్టెంబర్ 3, ప్రభాత వార్త:**

గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ!! మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 7న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు గ్రామ పంచాయతీ,మున్సిపల్ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు ముద్రించిన ప్రచార వాల్ పోస్టర్లను బుధవారం ఇల్లెందు మున్సిపల్ కార్మికుల అడ్డాల వద్ద, మండల పరిధిలోని రొంపేడు,మిట్టపల్లి, మామిడిగూడెం, పోలారం,పోచారం, బోయితండా, మాణిక్యారం, మసివాగు ,ముత్తారపు కట్ట గ్రామ పంచాయతీలలో పోస్టర్లావిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ప్రజా ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు.రెక్కలు తప్ప ఆస్తులు లేని ఈ కార్మికులకు సమానపనికి సమాన వేతనం,కనీస వేతనాలు కూడ అమలు చేయడం లేదని విమర్శించారు.మురికిలో మునిగి వీధులను శుభ్రం చేస్తున్న సపాయి కార్మికులకు హెల్త్ కార్డులు కూడా ఇవ్వకపోవడం చాలా విచారకరమని అన్నారు.కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 20లక్షలు,సాధారణ మరణానికి 10లక్షలు ఇవ్వాలని మరణించిన వారి కుటుంబంలో మరొకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మిక సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 7న హైదరాబాదులో నిర్వహించే ఐఎఫ్టియు సదస్సుకు కార్మికులు పెద్ద ఎత్తున కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్,జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్,జిల్లా నాయకులు టి యు ఎం చారి, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బానోత్ భీముడు,ఈసం అరుణ,భూక్య తిరుపతి,అజ్మీర శ్రీను పాల్గొన్నారు.







## రూ.II లక్షలతో లక్ష్మీ గణపతి అలంకరణ...

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని పాండురంగాపురం రామాలయం సెంటర్ నందు రామాలయం కమిటీ కుర్రాళ్ళు ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వరసిద్ధి వినాయకుడికి 11 లక్షల 1116 అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్తిమల్ల శ్రీకాంత్ , ఇలవాల భరత్ రెడ్డి,దేవినేని పవన్ , గుండా ఫణి కిషోర్ రెడ్డి, కోటి శ్రీకాంత్, కోటి విజయభాస్కర్, వంశీకృష్ణ, చందు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు గురువారం రోజు సాయంత్రం అన్నదానం, లడ్డు వేలంపాట కార్యక్రమం జరగబడునని తెలిపారు.






## వినాయకునికి పూజలు చేసిన జడ్జి..

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

పట్టణంలోని కోర్టు ఏరియాలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన



మండపంలో జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి వినాయకునికి బుధవారం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు, 24 వ వార్డు మాజీ కౌన్సిలర్ తార, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు లాలు, రమేష్, శ్రీను, బిపిన్, చంద్రశేఖర్ ఉన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని..


### - మనస్థాపానికి గురైన ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 3 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోనిరామవరం పంజాబ్ గడ్డకు



చెందిన మైలారం జై కుమార్(23) బుధవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మూడు సంవత్సరాల క్రితం హైదరాబాదుకు చెందిన అఖిల భార్గవిని



అమ్మాయిని జై కుమార్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు రెండేళ్లపాటు ఖమ్మంలో ఉంటూ ప్రైవేట్ జాబ్ చేసుకొని కలిసి ఉన్నారు. హైదరాబాద్ లో ఉన్న తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లిన అఖిల భార్గవి సంవత్సరం క్రితం జై కుమార్ పై వరకట్న వేధింపులు పై కేసు నమోదు చేయించింది. రెండు నెలల క్రితం కోర్టుకు వచ్చి తనకు జై కుమార్ వద్దని చెప్పడంతో మనస్థాపానికి గురైన జై కుమార్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి మైలారం ప్రసాద్ టూ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొన్నారు.

## గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుగా ఇరుగుప్రకాష్

**బచ్చన్నపేట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ శాఖ అధ్యక్షులుగా ఇరుగు ప్రకాష్‌ను నియమిస్తూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నియామక పత్రాన్ని తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడానికి గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఎన్నికైన నూతన అధ్యక్షుడు ఇరుగు ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సహకరించిన మండల,గ్రామపార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పత్తికి ఎంఎస్‌పి క్వింటాకు రూ.10,075 ప్రకటించాలి

*దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*
ముడిపత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలనే కేంద్ర ప్రభుత్వనిర్ణయం వెనక్కి తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) దమ్మపేటమండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ జీవో కాపీలను బుధవారం దగ్ధంచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్‌కెఎం నాయకులు, అఖిలభారతఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము,తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీ నారాయణ, తెలంగాణ రాష్ట్రరైతు సంఘం నాయకులు సుంకిపాక ధర్మలు మాట్లాడుతూ పత్తికి ఎంఎస్‌పిక్వింటాకు రూ.10,075 చొప్పున ప్రకటించాలని, ఆత్మహత్య చేసుకున్న బాధితరైతు కుటుంబానికి రూ.25లక్షలు చొప్పున పరిహారంగా





ప్రకటించాలని, రైతులసంక్షేమానికి, వ్యవసాయ రంగానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్(ఎఫ్‌టిఎ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వంలో రోజుకు 31మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, కానీ గత 11 ఏళ్లుగా మోడీప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని పేర్కొన్నారు.కాని రూ.16.11 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాన్ని మాత్రం రద్దు చేశారనిఅన్నారు. 2014 నుండి నష్ట పరిహారాన్ని వెంటనే రూ.25 లక్షలకు పెంచాలనిఎస్‌కెఎం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తోందన్నారు. ఈక్రమంలో ఈనెల 10వ తేదీన కొత్తగూడెం లో జరిగే జిల్లా సదస్సు జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, కురసంముత్యాలరావు, కేసరి వెంకటేష్, మురహరి రఘు, గంగాధర నాగమణి, జుంజునూరిముక్తేశ్వరి, జుంజునూరి నాగరాజు, రావుల శోభన్, బాబు,నక్క నాగమణి, ఎస్ కే జానీబీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*
చంద్రుగొండ మండలం బెండలపాడు లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులను, ప్రజాసంఘాలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ మీడియం బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులను,




ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని తప్పుపట్టారు. ముఖ్యమంత్రి పర్యటన సిపిఎం పార్టీ స్వాగతించిందని జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావించి ప్రజా సమస్యలు వివరించడానికి అనుమతులు కోరితే నిరాకరించారని ఇది ఎక్కడ ప్రజాస్వామ్యమని నిలదీశారు. ప్రజా పాలన అని చెప్పుకునే ఈ ప్రభుత్వం ప్రజా సంఘాల హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. సిపిఎం నాయకులు ఎస్ఎఫ్ఐ, సిఐటియు రైతు సంఘ, ప్రజా సంఘ నాయకులు అక్రమ అరెస్టులను ఖండించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బండారు రవికుమార్, అశ్వారావుపేట కార్యదర్శి సోడియం ప్రసాదు, కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, ములకలపల్లి కార్యదర్శి ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి నాయుడు, గౌరీ నాగేశ్వరరావు, దొడ్డ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

**గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ**

**మునగాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్ కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర లో కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని చేయలేదన్నారు. హెల్త్ ఇన్సూ



రెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని అన్నారు.2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది. అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు, పి నరసయ్య, ఎస్ రఘు, ఎం ముత్తయ్య, సాగర్, ఎస్ నాగరాజు, ఎం మరియమ్మ, విమల, కుమారి, డి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదు

*కారేపల్లి: సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*
వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగే ఊరేగింపులో డీజే లకు పర్మిషన్ లేదని సిఐ బి. తిరుపతి రెడ్డి తెలిపారు. కారేపల్లి సర్కిల్ కార్యాలయంలో బుధవారం సిఐ మాట్లాడుతూ ఎవరైనా అతిక్రమించి, డీజే లు ఉపయోగించినట్లు తెలిస్తే, వారి డీజే లను సీజ్ చేయడంతో పాటు యజమాని పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం రోజు అన్ని గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో జరిగేలా మండపాల నిర్వాహకులు చూసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా అక్కడి మండప నిర్వహకులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, అందుకే ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని సిఐ పేర్కొన్నారు.




## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం

*దమ్మపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*



మండల కేంద్రం దమ్మపేటలోని బాలాజీ సెంటర్‌లో గణేష్ నవరాత్రి వేడుకల్లోభాగంగా బుధవారం గణపతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నుండి నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికిభక్తులు విరివిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉత్సవ కమిటి భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## ఆదివాసీ నాయకున్ని అరెస్టు చేసిన పోలీస్‌లు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీకి చెందిన ఆదివాసీ నాయకుడు మడకంనాగేశ్వరరావును పోలీస్‌లు బుధవారం ఉదయం ముందస్తు అరెస్టులు చేశారు.నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసేందుకు వస్తున్ననేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. దీంతో ఆదివాసీనాయకుడు మడకంను అరెస్టు చేయడాన్ని నిరశిస్తూ రామన్నగూడెం గ్రామ పంచాయతీకిచెందిన ఆదివాసీ ప్రజలు అందరూ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

## మరమ్మతులు చేయరూ ....ప్రమాదానికి నెలవు గోతులు.

*...దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతం వార్త :*



మండలపల్లి నుండి అశ్వరావుపేట వరకు వెళ్లే జాతీయ రహదారిపై అడుగు లోతు గోతులు ఏర్పడ్డాయి. ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేయకపోవడంతో ప్రమాదాలకు నెలయంగా మారింది. చెట్ల పొదలు రోడ్లపైకి వచ్చి రహదారి మూసుకుపోవడంతో రాత్రి సమయాలలో ద్విచక్ర వాహనదారులు, కార్లు ప్రమాదాలకు గురవుతున్నాయి. ద్విచక్ర వాహనాలు గోతుల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి గోతులకు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముక్కు పచ్చలారని విద్యార్థులతో పారిశుద్ధ్య పనులు.

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పిల్లల తల్లిదండ్రులు..**

*వైరా సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:*





వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బ్రాహ్మణపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో విద్యార్థినీలతో వెట్టిచాకిరి చేపిస్తున్న విషయం ఆలస్యంగా తెలుగులోకి వచ్చింది.. ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేస్తున్నాము అని ఓవైపు ప్రభుత్వం చెబుతుంటే ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడం లేదు. వైరా లో సర్కారు బడిలో నిర్వహణ అధ్వానంగా తయారైంది విద్యాబుద్ధులు చెప్పి ఉన్నతవంతులుగా తీర్చిదిదలచిన ఉపాధ్యాయులు ముక్కుపచ్చలారని విద్యార్థులతో పారిశుద్ధ పనులు చేపిస్తున్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులు తో రకరకాల పనులు చేపిస్తున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు గమనించారు, ఈ క్రమంలో విద్యార్థులతో ఎందుకు అలా పనిచేపిస్తున్నారు చదువుకుందామని పాఠశాలకు వచ్చిన విద్యార్థినీలకు మీరు చెప్పే విద్యా బోధన అని ప్రశ్నించగా అంతా మా ఇష్టం మేము వేట్ట చాకిరి చేపించుకుంటాం తర్వాతే చదువు చెబుతాం ఎవరికి ఏమి చెప్పవలసిన అవసరమాకు లేదు మేము చెప్పిందే ఇక్కడ వేదం అనే విధంగా అక్కడే ఉపాధ్యాయుడు విధానం కనిపిస్తుంది ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని అన్ని సౌకర్యాలు కనపడుస్తుంటే దానికి విరుద్ధంగా ఇక్కడ ఉపాధ్యాయులు వారితో వెట్టిచాకిరి చేపిస్తున్నారు పాఠశాల కి వచ్చిన విద్యార్థులు పాఠశాల ఆవరణను శుభ్రపరచాలి, తరగతి గదులు శుభ్రపరచాలి అన్ని వారే చేయాలి మీరు మాత్రం చూస్తూ కూర్చు ఉంటారు, ఉపాధ్యాయులు విద్యాబుద్ధులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన వారు విద్యార్థినిలతో ఇలా చాకిరి చేపిస్తే వారికి విద్య ఏ విధంగా అందుతుంది జిల్లా విద్యాశాఖ అధికారి. తక్షణమే పాఠశాలలో విద్యార్థులపై విద్యార్థులతో పారిశుధ్య పనులు చేపిస్తున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుడు పై చర్యలు ఉంటాయో లేవో వేచి చూడాలి..

# మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి

*వైరా సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:*



వైరా మార్కెట్లో మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా వ్యవసాయ మార్కెట్లో తెలంగాణ రైతు సంఘం బృందం వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో ఉంచిన పెసలు ను రైతులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ ఆగస్టు రెండో వారం నుంచి కురిసిన వర్షాలకు ఖరీఫ్ సీజన్లో వందలాది ఎకరాల్లో పెసర పంట కోయకుండా పోయింది. అని అరకోర గా రైతులు చేతికి వచ్చిన పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మార్క్ ఫెడ్ చేయకపోవడం వల్ల ప్రవేట్ వ్యాపారులు క్వింటాలకు రూ 4 వేల నుంచి 5 వేల రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రం ప్రారంభమైతే కనీసం మద్దతు ధర క్వింటాలకు రూ 8800/ రైతులకు లభించే అవకాశం ఉందని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని కోరారు అదేవిధంగా కోతకు పనికి రాకుండా పోయిన పెసర పంటకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య, కొల్లి నరసింహారావు, కొమ్మురి శ్రీనివాసరావు, జాలాది గోపాల్ రావు, కామినేని రవి, చిత్తారు మురళి, యనమద్ది రామకృష్ణ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజన్సీ ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వం

## అండర్ రైల్వే బిడ్జీతో అవస్థలు చీమలపాడు టేకులపల్లి రహదారి అస్థవ్యస్థం

*కారేపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*





ఏజన్సీ లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది. లింక్ రహదారులు, రైల్వే అండర్‌బ్రిడ్జీలు గిరిజనులను అవస్థల పాలుచేస్తున్నాయి. సింగరేణి మండలంలో మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందక గిరిజనుల ప్రాణాలు హరి మంటున్నాయి. దక్షి ణ మధ్య రైల్వే సిబ్బంది వేతన ఖర్చు తగ్గించుకునే పేరుతో రైల్వే గేట్లను తొలగించి కెజెక్రాంతండా, మొట్లగూడెం, గాదెపాడు వద్ద అండర్ రైల్వే బ్రిడ్జీలను నిర్మించింది. ఆ అండర్ బ్రిడ్జీ లు వర్షాకాలంలో చెరువులను తలపిస్తూ బ్రిడ్జీల గుండా రాక పోకలు నిలిచిపోతున్నాయి. పంట చేలకు అరకలు వేళ్లాలన్నా, విద్యార్థులు పాఠశాలకు, వైద్యం కోసం వాహనాల ద్వారా అండర్ బ్రిడ్జీల నుండి వెళ్ళాల్సి రావటంతో ఆ బ్రిడ్జీలు నీళ్లతో నిండి చేలకు వెళ్ళలేకపోతున్నారు.

ఇటివల గాదెపాడు అండర్ రైల్వే బ్రిడ్జీలో సింగరేణి మండల వ్యవసాయాధికారి కారు చిక్కుకోని ప్రాణాపాయ స్థితిని నుండి బయటపడ్డారు. దక్షి ణ మధ్య రైల్వే, అండర్ బ్రిడ్జీల నుండి నీటిని తొలగించాల్సి ఉండగా ఆ పనులు చేయక పోవటంతో ఈ ప్రాంత ప్రజలు అవస్థలు పాలవుతున్నారు. గుంతల మయంగా రహదారులుగిరిజన ప్రాంతాలలో రహదారులు గుంతల మయంగా మారి వాహనాలు తిరగలేని పరిస్థితి ఉంది. చీమలపాడు !! టేకులపల్లి రహదారి గుండా నిత్యం ఈ ప్రాంత ప్రజలు ప్రయణిస్తుంటారు. ఈ రహదారి గుంతలు పడటంతో వాహనాలు వాటిలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇల్లందు!!ఖమ్మం ప్రధాన రహదారి కొమ్ముగూడెం!!గాంధీనగర్ మధ్య గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ రహదారి గుండా ప్రజాప్రతినిధునులు, అధికారులు నిత్యం ప్రయణిస్తుంటారు.

అయినా మరమ్మతుల ఆలోచన వారికి రావటం లేదు. ఆసుపత్రి హామీలకే పరిమితమైందికారేపల్లిలో 50 పడకల ఆసుపత్రి ప్రజాప్రతినిధుల హామీలకే పరిమితమైంది. చీమలపాడు, గాంధీనగర్‌ప్రాంతాలలో అదనపు పీహెచ్‌సీ ఏర్పాటు ప్రతిపాధనలు పురిటిలోనే నిలిచిపోయాయి. దీంతో పేదలు వైద్యం కోసం అవస్థలు పడుతున్నారు. చీమలపాడు ప్రాంతవాసులు వైద్యం కోసం 25 కిలోమీటర్ల ఇల్లందు కు వెళ్లాల్సి వస్తుంది. ఏజన్సీ సమస్యలు పరిష్కరించాలి గిరిజన సంఘం నేత అజ్మీర శోభన్‌నాయక్ఏజన్సీలో నెల కొన్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ప్రమాదాలు జరగక ముందే అండర్ బ్రిడ్జీలలో ఎప్పటికప్పుడు నీటిని తొలగింపు చర్యలు చేపట్టాలి. లింక్ రహదారులు, ప్రధాన రహదారుల మరమ్మత్తులలో అలసత్వం వద్దు. కారేపల్లిలో 50 పడకల అసుపత్రి, 108, చీమలపాడు ప్రాంతంలో పీహెచ్‌సీ ఏర్పాటుపై గిరిజన సంఘం ఆధ్వర్యంలో అందోళన నిర్వహించాము. దాని ఫలితంగా కారేపల్లి పీహెచ్‌సీకి 108 మంజూరైంది. 50 పడకల ఆసుపత్రికి ప్రభుత్వం హామీ ఇచ్చింది. దాని మంజూరు అందోళనలు జరుపుతాం.

## మండల కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులుగా రాజేష్

*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులుగా గరిడేపల్లి గ్రామానికి చెందిన విద్యావంతుడైన కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షుల నియామకంలో భాగంగా రాజేష్ ను నియమించారు. రాజేష్ నియామకం ప మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమా నులు, మండల, గ్రామ వాసు లు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు ఈ బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి, పార్టీ పెద్దలకు, యువజన, మండల కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు చేరువయ్యేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.




## గణేష్ ఉత్సవాలకు 25 వేలు వితర

*కారేపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయితీలో జరిగే వినాయక చవితి ఉత్సవాలకు 25 వేల ఆర్థిక సాయం అందజేశారు వివిధ కులాల ఆధ్వర్యంలో జరిగే వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ప్రతి కాలనీలో జరిగే వినాయక ఉత్సవాలు వద్దకు వెళ్లి సర్పంచ్ దంపతులు అజ్మీర్ నరేష్ నాయక్ ఉమారాణిలు నగదు స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు గ్రామ ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుని కోరినట్టు తెలిపారు. తమ వంతు సహకారంగా. మాదారం గ్రామంలో ఎస్టి కాలనీ యందు 10 000 రూపాయలు ఎస్టి బంజార కాలని లో 3016 ,బీసీ కాలనీ వన్ 2016 బీసీ కాలనీ, టు 2016 గోవిందు తండా గ్రామాల్లో జరిగే మూడు చోట్ల ఆర్థిక సాయం అందజేసినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత చాలా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుర్ర శీను సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ కిసాన్ కిల్ జిల్లా కార్యదర్శి మాదారం గ్రామ శాఖ అధ్యక్షులు కిలారీ అప్పారావు కాసాని లక్షీ ్మనారాయణ బట్టు సంఘయ్య ఎస్కె బందేలి పోతనబోయినా రవి కవిటి నాగేశ్వరరావు అజ్మీర మోతిలాల్ మూడు భాను బి రవి భోగి భద్రయ్య రావుల నాగయ్య ,బట్టు నరసయ్య బానోత్ శ్యామల లు దుప్పటి గోవిందు పోతన బోయిన సహదేవ్ పావురాలు శేషుబాబు కావేటు రాములు పూణే ఎర్రయ్య పూణేం నరసింహారావు చీమల శీను మునీందర్ గణేష్ సంజు ఉపేందర్ లతోపాటు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

*..కారేపల్లి; సెప్టెంబర్ 3 ప్రభాతవా*



మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ వేతనాలు, కనీస వేతనం అమలు చేయాలని తదితర సమస్యలపై తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ బుధవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న అనేక సమ్మెలు ఆందోళనలు పోరాటాలు దశలవారీగా నిర్వహించాలన్నారు. గత ప్రస్తుత ప్రభుత్వాలు సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడం లేదని ఇది కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నట్లుగా ప్రభుత్వాలను భావించవలసి వస్తుందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం కార్మికులకు వర్తించే పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానాన్ని అమలు చేయడం అంటే పని గంటలను పెంచడం శ్రమను దోచుకోవడమేనని పేర్కొన్నారు. ఇస్తున్న అరకొర వేతనాలు సమయం ప్రకారం ఈయకపోవడం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ప్రతినెల ఐదో తారీకు లోపల వేతనం చెల్లించాలని కే నరేంద్ర డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో, ఎంపీ ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగేశ్వరరావు, ఎస్.కె హుస్సేన్, బాలయ్య, జి శ్రీను, గౌతమ్, మంగిలాల్, హేమ్చంద్, ఆధర్ల. శ్రీను, నంద, వజ్జా భాస్కర్ చల్ల నాగేష్ పాల్గొన్నారు

# మండపాల్లో పూజలు అందుకుంటున్న గణనాధులు...

**- పూజలు చేసిన సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్**

*సత్తుపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :*





వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ, గ్రామాల్లో, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాధులు కొలువుదీరి భక్తుల చేత పూజలు అందుకుంటున్నారు. వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గత నెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ నవరాత్రి ఉత్సవాలు పట్టణ, గ్రామాల్లో, కొలువుదీరిన గణనాథులు పూజలు అందుకుంటుండగా ప్రతిరోజు రాత్రుళ్ళు భక్తుల కోసం ప్రత్యేక సాంస్కృతి క, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆలయ కమిటీ వారిచే నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పూజలు చేసిన సత్యమ్మ తల్లి కమిటీ చైర్మన్... మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో హనుమాన్ సెంటర్ బీసీ కాలనీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల మండపంలో శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరుకుల్ల అప్పారావు, రాజేశ్వరి, దంపతులు బుధవారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నరుకుల్లా అప్పారావు దంపతులు ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమానికి బాల గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# సత్తుపల్లి టు బెండలపాడు...

**- సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు..**

*సత్తుపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :*





రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో పేదలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాలను ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ల ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపునుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. బెండలపాడు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించనున్న ఇందిరమ్మ గృహాల ప్రవేశానికి ఎమ్మెల్యే దంపతులు ఆధ్వర్యంలో మోటర్ సైకిల్లు, కార్లు, లారీలు, బస్సులలో, పెద్ద ఎత్తున హాజరు కాగా ఈ ర్యాలీని ఎమ్మెల్యే దంపతులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహన ర్యాలీ లు సత్తుపల్లి నుంచి వయా వియం బంజర మీదుగా బెండలపాడు సీఎం కు ఏర్పాటు చేసిన సభ స్థల వద్దకు చేరుకున్నాయి. ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగలేటి శ్రీనివాసరెడ్డి లా కి ఎలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లు స్వాగతం పలికారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఇరువురికి తీవ్ర గాయాలు

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కాటాయిగూడెం గ్రామం వద్ద బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టాయి. దీంతో రెండు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ పిలక నాగేశ్వరరావు ఆర్లగూడెం నుండి లక్ష్మీనగరం వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన సోడి జోగి అనే వ్యక్తి మరో ద్విచక్ర వాహనంపై ములకపాడు నుండి మారాయిగూడెం వైపు వెళుతుండగా రెండు ద్విచక్ర వాహనాలు కాటాయగూడెం గ్రామం వద్ద ఢీకొట్టాయి. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు.

# వినాయక నిమజ్జనం ఘాటు వద్ద ఐటిసి సేవలు ప్రశంసనీయం

**-రోటరి క్లబ్ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



రోటరీ క్లబ్ ఇన్ భద్ర,ఐటీసీ ఆధ్వర్యంలో భద్రాచలం గోదావరి నిమజ్జన ఘాటును భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవిన్యూ అధికారులు పంచాయతీ పోలీస్ శాఖ మరియు వైద్య అధికారులు వాటర్ బోర్డు తగు చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఇన్ భద్ర రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో గణేష్ నిమజ్జనంలో సేవలాందిస్తున్న సిబ్బంది, అధికారులకి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు టీ,కాఫీలు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ ఉచితంగా పంపిణీ చేసే స్టాల్ ని రోటరీ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రోటరీ ఇన్ భద్ర, ఐటీసీ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వినాయకుని నిమజ్జనంకే కాకుండా శ్రీరామ నవమి, ముక్కోటికి ఇన్ భద్రా తరఫున మాకు తోచిన సహాయం చేస్తూనే ఉన్నామని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఇక్కడ ఒక నాలుగు క్రేన్లు ఇన్ భద్రా తరుపున అందించమని అదేవిధంగా ఉచితంగా బిస్కెట్లు,పాలు,వాటర్ బాటిల్, టీ,కాఫీ ప్రముఖ ఐటిసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ ఏర్పాటు చేసారని అన్నారు ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ కి ధ న్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు సేవలు అందించే బాధ్యత ఈ ప్రాంత ప్రజలపై ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్ భద్ర సెక్రటరీ చాంద్ భాష, ఐటీసీ మేనేజర్ చెంగల్ రావు, చంద్రశేఖర్, ఏగి మురళీకృష్ణ విశ్వనాథం,భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, మాధవరెడ్డి,సోమశేఖర్, మహేష్ రెడ్డి, ప్రసాద్,సుధాకర్ రెడ్డి, కే వెంకటేశ్వరరావు,మూర్తి, భద్రాచలం తహసీల్దార్, పంచాయతీ ఈవో తదితరులు పాల్గొన్నారు.




## 12న చలో ప్రజా భవన్ జయప్రదం చేయండి...

**- పిఎస్ సిడబ్ల్యూయు అధ్యక్షులు శరత్...**

*సత్తుపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :*




సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న చలో ప్రజాభవన్ కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్( పి ఎస్ సి డబ్ల్యూ యు ) సత్తుపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో సమంత క్యాంపులో బుధవారం జేఏసీ ఏర్పాటు చేసి పోస్టర్ ఆవిష్కరణ జరిగిన అనంతరం జనరల్ బాడీ నిర్వహించారు.ఈ సందర్భంగా పిఎస్ సి డబ్ల్యూ యు కొత్తగూడెం రీజియన్ అద్యక్షులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలో వచ్చి 20 నెలల కావస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనంలో పెంచితే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా అవసరం లేదని వారు గుర్తు చేశారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు చాలా చోట్ల పిఎఫ్ లు అందటం లేదని వేతనాలు సక్రమంగా ఇవ్వటం లేదని వారు అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న జరుగు కార్యక్రమానికి కార్మికులందరూ దరఖాస్తులతో ప్రజాభవన్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు. వేతనాలు పెంచాలని గత ఒప్పందాలు అమలు చేయాలని సింగరేణిలో లాభాల బోనస్తులు 20వేల రూపాయలు చెల్లించాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలని, క్యాటగిరైజేషన్ సెలవులతో సహా అన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, వై కనకయ్య, రవి వర్మ నరేష్ కె వెంకటేష్,వై ప్రసాద్, ఎండి ఖలీల్ బాబా, బి రమేష్ ఎస్ కే యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.


## సీఎం సభకు బయల్దేరి వెళ్లిన చెన్నూరు కాంగ్రెస్ నాయకులు

*కల్లూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా: మట్టా దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు మండలం చెన్నూరు గ్రామం నుంచి చెన్నూరు, రావికంపాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె వి ఆర్ ఆధ్వర్యంలో బుధవారం బెండాలపాడు కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల సభ్యులు , నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రేవంతుడి ఆశీర్వాదం అందుకున్న విజయుడు

*బూర్గంపహాడ్ ,సెప్టెంబర్4, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బూర్గంపహాడ్ మండలం మాజీ జడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటేశ్వర్లు తోడ్పాటుతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేవంతుడి ఆశీస్సులు అందుకోవడంతో ఆయన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో పార్టీకి విధేయుడిగా ఉండి పాయం గెలుపుకి శక్తి వంచన లేకుండా కృషిచేసిన అయనను గుర్తించి రేవంత్ రెడ్డితో కల్పించిన మంత్రికి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# యూరియా కోసం రైతుల అరగోస

**ఒక్క కట్ట యూరియా కోసం తెల్లవారులు పడిగాపులు**
**15 కేంద్రాలకు 110 కట్టల చొప్పున 1650 యూరియా కట్టలు**
**యూరియా కోసం వందల సంఖ్యలో క్యూ కట్టిన రైతులు**
**అయినా రైతుకు అందని యూరియా**




*నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:* యూరియా కోసం రైతులు పరగోస పడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద రైతులు తెల్లవారులు పడిగాపులు కాస్తున్నారు. అన్న, పానీయాలు మానుకుని యూరియా కోసం రైతులు నిరీక్షి స్తున్నారు. ప్రభుత్వం యూరియా సరఫరాలో వ్యవహరిస్తున్న నిరక్ష ్యం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క యూరియా కట్ట కోసం సొసైటీల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సాయంత్రం వరకు ఒక్క యూరియా కట్ట దొరకక పోవడంతో రైతులు బగ్గుమంటున్నారు. ఇది నేలకొండపల్లి మండలంలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇక్కట్లు. మండలం లోని 10 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలతో పాటు యూరియా పంపిణీ కోసం మరో ఐదు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేసారు. కాగా, ప్రతీ కేంద్రం కు 110 యూరియా కట్టలను సరఫరా మాత్రమే చేసారు. ప్రతీ కేంద్రం కు వందలాది మంది రైతులు యూరియా కోసం క్యూ కట్టారు. నేలకొండపల్లి, నాచేపల్లి, రాజారాంపేట తదితర కేంద్రాల వద్ద ఎండలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు పడిగాపులు పడుతున్నారు. అయితే, రైతు కు ఒక్క కట్ట మాత్రమే పంపిణీ చేసారు. వందలాది మంది రైతులకు అధికారులు కూపన్లు జారీ చేసారు. వచ్చిన 110 కట్టలకు గాను దాదాపు 200 మందికి పైగా కూపన్లు జారీచేసారు. ఉన్న స్టాక్ అయిపోయిన తర్వాత అధికారులను రైతులు నిలదీసారు. కట్టలు లేనప్పుడు ఎందుకు కూపన్లు జారీ చేశారు అంటూ అధికారులను రైతులు నిలదీసి ప్రశ్నించారు. దీంతో పలు చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీస్ వ వ ేరా నడుమ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఖమ్మం ఆర్డీవో నరసింహారావు మండలం లోని మూటాపురం, రాజేశ్వరపురం కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. రైతులు, అధికారులతో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో నరసింహారావు అధికారులను ఆదేశించారు. కాగా, ప్రతి రైతుకు కనీసం మూడు యూరియా కట్టలు అందించాలని మూటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు, బెల్లం శ్రీనివాసరావు ఆర్డీవో కు వినతిపత్రం అందించారు. అనంతరం, ఆర్డీవో అధికారులకు పలు సూచనలు చేశారు. పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అప్రమతంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల వ్యవసాయాధికారి యం. రాధ

# యూరియా పంపిణీలో రైతులపై అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారి

**రైతులను నెట్టివేస్తూ దూషించిన వైనం**
**అన్నదాతల తీవ్ర ఆగ్రహం అధికారికి, రైతులకు మధ్య వాగ్వివాదం!!**
**సొసైటీ వద్ద నెలకొన్న ఉద్రిక్త**



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:* రైతులకు అవసరమైన యూరియా పంపిణీలో ఓ మండల స్థాయి అధికారి రైతుల పై అత్యుత్సాహం ప్రదర్శించిన ఘటన బుధవారం చెరువుమాదారం లోని రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరిపతి సంఘం నందు జరిగింది. గ్రామస్తులు, రైతులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలంలోని రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రాజారాంపేట, చెరువుమాదారం, మంగాపురంతండా గ్రామాల లోని రైతులు సుమారు 5 వేల ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు. ప్రస్తుత యూరియా కొరత నేపథ్యంలో బుధవారం సొసైటీకి కేవలం 110 కట్టల యూరియా మాత్రమే రావడంతో యూరియా పంపిణీలో తీవ్ర గందరగోళం నెలకొంది. సొసైటీ సిబ్బంది ద్వారా రైతులందరికీ సమన్వయంతో పంపిణీ చేయడం సాధ్యం కాదనే ఆలోచనతో మండల అధికారులు, పోలీసుల సమక్షంలో పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఒక్కో రైతుకు పాస్ బుక్కుల ద్వారా ఒక్క యూరియా కట్ట మాత్రమే పంపిణీ చేస్తుండగా రైతులు తమకు ఒక కట్ట ఏ మూలకు సరిపోతుందంటూ అక్కడే ఉన్న నేలకొండపల్లి ఎంపీఓ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆరుగాలం కష్టపడి వరి సాగు చేస్తున్న ప్రస్తుత తరుణంలో పంటకు యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందంటూ రైతులు వాపోయారు. సకాలంలో యూరియాను సమపాళ్లలో అందించకపోతే దిగుబడులలో తీవ్ర ప్రభావం చూపిస్తుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అదనంగా కావాలంటూ అడిగిన రైతులపై సొసైటీ వద్దకు యూరియా పంపిణీ నిమిత్తం వచ్చిన సదరు అధికారి రైతులపై అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆఅధికారి యూరియా కోసం వచ్చిన రైతులపై కోపంతో ఊగిపోతూ దూషిస్తూ చేతులతో నెట్టివేసారు. యూరియా కోసం తీవ్ర ఆవేదనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులతో సంయమనం పాటించి సర్ది చెప్పాల్సిన సదరు అధికారి కోపోద్రిక్తుడై ఊగిపోయారు. అందరికీ అవసరమైనన్ని యూరియా కట్టలు ఇవ్వలేము ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ నిరక్ష ్యంగా అధికారి శివ సమాధానం చెప్పగడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వివాదానికి దిగారు. ఒక దశలో ఒకరినొకరు తోసుకుంటూ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. దీంతో నేలకొండపల్లి పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు సర్ది చెప్పడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

# యూరియా కోసం అన్నదాతల అష్టకష్టాలు

**. పలు సెంటర్లో బారులు తీరిన రైతులు..**
**రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన..**




*కూసుమంచి, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త) :* మండల వ్యాప్తంగా 17 ప్రత్యేక కేంద్రాలలో ఏర్పాటుచేసిన యూరియా ను అధికారులు రైతులకు బుధవారం పంపిణీ చేశారు. ఒక్కొక్క సెంటర్ కి తక్కువ యూరియా బస్తాలు రావడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు గ్రామాల్లో తెల్లవారుజామునుండే యూరియా కేంద్రాల వద్ద రైతుల బారులు తీరి ఎదురుచూసిన యూరియా బస్తాలు దొరకలేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రైతులందరికీ యూరియా అందజేయాలితెలంగాణ రైతు సంఘం డిమాండ్..మండల వ్యాప్తంగా రైతులందరికీ సరిపడ యూరియాను అందజేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు సరిపడా యూరియా అందచేయాలని, రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వ విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు ఇంటూరి శేషయ్య, పందరి రైతులు పాల్గొన్నారు.




## నాలుగు సర్పంచుల పదవులు దివ్యాంగులకు ఏకగ్రీవం చేయా



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:* రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో 4 గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవులను దివ్యాంగులకు ఏకగ్రీవంగా ఇవ్వాలని టిడి జేపీసీ చైర్మన్ పి.వి చలమయ్య డిమాండ్ చేసారు.బుధవారం దివ్యాంగుల టిడి జేపీసీ ఆధ్వర్యంలో చెన్నారం గ్రామం నందు సంఘం మండల బాధ్యుడు కొరివి వీరన్న అధ్యక్షతన దివ్యాంగుల సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడి జేపీసీ చైర్మన్ పి.వి చలమయ్య మాట్లాడుతూ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు ఐదు వార్డులు సాధించుకున్నామని చెప్పారు. ప్రస్తుతం రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో నుండి ఒక దివ్యంగుడికి ఏకగ్రీవంగా ఒక వార్డుని కేటాయించాలని చెప్పారు. అలాగే, మండలంలో నాలుగు సర్పంచులు ఇవ్వాలని పరిస్థితులను బట్టి ఎంపీటీసీల స్థానాలు కూడా దివ్యాంగులకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ విషయమై అన్ని ప్రధాన రాజకీయ పార్టీల మండల అధ్యక్షులను, ఆయా పార్టీల ఎమ్మెల్యే, నియోజకవర్గ స్థాయి నాయకులను, పార్టీల అధిష్టానాలను కలిసి వినతి పత్రాలను అందజేయనున్నట్టు ఆయన చెప్పారు. ఈ మేరకు సమావేశంలో తీర్మానాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల బాధ్యులు బాకి రామకృష్ణ, గడిపూడి భాస్కరరావు, విక్టరీపాల్ , వివిధ గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి నాగరాజు, ఇస్లావత్ రామారావు, ఆకం లక్షి ్మ, వెంకన్న, పి పుల్లయ్య, నాగలక్షి ్మ, గోపి నాయుడు, సాయి, శ్రీను, లిక్కి రేణుక, వెంకటమ్మ, చందు, పగడాల నాగేశ్వరరావు, సువర్ణతో పాటు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

## పంటల నమోదు ప్రక్రియను పరిశీలించి ఏవో

*కామేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం కొండాయిగూడెం రెవెన్యూ పరిధిలో పంటల నమోదు కా ర్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి బుధవారం పరిశీలించారు.అనంతరం రైతులకు ఆ మె పలు సూచనలు చేశారు.కామేపల్లి,కొ మ్మినేపల్లి,కొత్తలింగాల,మద్దులపల్లి,ము చ్చర్ల,పొన్నెకల్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను రైతులు సంప్రదించి సాగు చేసిన పంటల వివరాలను,సర్వే నెంబర్లు వారీగా పంటలను నమోదు చేయించు కోవాలని కోరారు.అదే విధంగా ఈ సంవ త్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పం ట నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.పత్తి,వరి,పెసర,కంది,ఉద్యానవన పంటల అమ్మకాలు జరిపేటప్పుడు ఆ న్లైన్ లో నమోదు తప్పనిసరి చేసినందు న పంట నమోదు చేసుకోవాలని కోరారు .రైతు భరోసా కి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు.ఈ పంట నమోదు కార్యక్రమం వచ్చేనెల 25 లోపు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి క్లస్టర్ ఏఈఓ బి.భాస్కర్,రైతు ధరావత్ సురేష్ పాల్గొ న్నారు.

# సిఎం పర్యటన దృశ్యమాలిక














# రేపు గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ



**సిసిఎల్ఏ లోకేష్ కుమార్**

## నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష




**ఖమ్మం, సెప్టెంబర్03, ప్రభాతవార్త**

సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదారాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుంటారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం, వసతులు సమకూర్చినట్లు వివరించారు. 307 మంది గ్రామ పాలానాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట విజయవాడ మూడవ లైన్‌కు స్థల సేకరణ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ వివిధ అభివృద్ధి కార్యకమాల పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్03, ప్రభాత వార్త :**

కాజీపేట - విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని, ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకణ పై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్టారావు తో కలిసి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో కాజీపేట - విజయవాడ రైల్వే మూడవ లైన్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ తుది దశలో ఉందని తెలిపారు. ఈ భూ సేకరణ పూర్తి కావడమే ప్రాజెక్ట్ వేగవంతానికి కీలకమతుందని అన్నారు. ఈ మూడవ లైన్ పూర్తి అయితే రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయని, ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ-విశాఖపట్నం-చెన్నై మార్గాల్లో ట్రాఫిక్ తగ్గిపోతుందని వివరించారు. రైళ్ల ఆలస్యం తగ్గిపోవడంతో ప్రయాణికులకు, అలాగే పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు నాటికి పనులు పూర్తి చేసి, ప్రాజెక్టను ముందుకు తీసుకెళ్లాలని, భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. ఈ సమీక్షలో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్‌ని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్

**సత్తుపల్లి సెప్టెంబర్3 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ జంగాల కాలనీలో ఏకదంతాయ గణేష్ ఉత్సవ కమిటీ, రాజీవ్ నగర్ లో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పుడి మహేష్ బుధవారం సందర్శించి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ ఆలయాల్లో మాజీచైర్మన్ మహేష్ ను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి అనీలు పర్వతనేని వేణు ఉప్పు హనుమంత తిరుపతి శీను గుంజా వెంకటేశ్వరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.